بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపుటి: 9 సంచిక : 26-27

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

27 జూన్ - జులై 04 2024 క్రీ, శ. 27 ఎహసాన్ - 04 వఫా 1403 హి, శ. 20-27 జుల్ హజ్ 1445 హి,ఖ.


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اِنَّ اللّٰہَ لَہٗ مُلۡکُ السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ یُحۡیٖ وَیُمِیۡتُ ؕ وَمَا لَکُمۡ مِّنۡ دُوۡنِ اللّٰہِ مِنۡ وَّلِیٍّ وَّلَا نَصِیۡرٍ ﴿۱۱۶﴾

**అనువాదం:** నిశ్చయముగా భూమ్యాకాశముల ప్రభుత్వం అల్లాహ్‌దే. అతడు బ్రతికించును, చంపును కూడ. మీ కొరకు అల్లాహ్ తప్ప మరెవడు మిత్రుడు గాని, సహాయకుడు గాని లేడు.

**( తౌబహ్: 116)**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**పరస్పరం ప్రేమానురాగాలతో జీవించండి, విభేదాలు, వైశమ్యాలను వదిలివేయండి. అన్ని రకాల హేళనలు, హేవగింపుల నుండి దూరముగా ఉండండి. ఎందుకనగా హేళన స్వభావం మానవున్ని సత్యం నుండి దూరం చేసి ఎక్కడి నుండో మరెక్కడికో చేర్చుతుంది.**

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### మీ జీవితంలో మార్పును సృష్టించుకోండి:

వాస్తవమేమనగా దేవుడు కోరునది చేయగల సమర్థుడు. జనావాసాలు గల ప్రాంతాలను ఖండరాలుగా, ఖండరాలుగా ఉన్న ప్రాంతాన్ని జనావాసాలుగా పరివర్తనం చేయగలడు. బాబుల్‌ను ఏమి చేశాడు?. ఆ ప్రాంతాన్ని మానవుడు జనావాసా ప్రాంతంగా తీర్చి దిద్దాలని ప్రణాళికను రూపొందించుకున్నాడు. కాని ఆ ప్రాంతం ఖండరాలుగా మారిపోయింది, గుడ్ల గూబల నివాస స్థలంగా మారిపోయింది. కాని మానవుడు ఖండరాలుగా మార్చాలనుకున్న ప్రాంతం ప్రపంచానికే మూల కేంద్రముగా మారిపోయింది. కావున బాగుగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, అల్లాహ్‌ను వీడి ఔషదాలపై, ప్రణాళికలపై నమ్మకాన్ని పెంచుకోవడం మూర్ఖత్వమే అవుతుంది. ఒక క్రొత్త జీవితాన్ని పొందాలనుకున్నచో అధికముగా అస్తఘ్‌ఫార్‌లు చదవగలరు. అధిక పనులలో నిమగ్నమయ్యేవారు అధికముగా భయపడవలెయును. ఉద్యోగస్తులు ప్రాథమిక విధులను అధికముగా వదిలి వేస్తుంటారు. కేవలం కొన్ని సందర్భాలలోనే జొహర్ మరియు అసర్, అదే విధముగా మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదువవచ్చును. ఒకవేళ నమాజ్ కోసం పై అధికారులను సమయం అడిగినచో వారు తప్పక కేటాయిస్తారనే విషయం నాకు తెలుసు. ఇందుకోసం ఉన్నత అధికారులు తమ క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు కూడ జారి చేస్తారు. ఇలాంటి సాకులను చూపి నమాజ్‌లను వదిలి వేయడమనగా అది కేవలం మనస్సు యొక్క అల్లరి అనబడుతుంది తప్ప మరేమి కాదు. దేవుని హక్కులు మరియు దేవుని దాసుల హక్కులను చెల్లించు విషయంలో దౌర్జన్యంగా వ్యవహరించకుము.

### మీరు దేవుని సన్నిహితులలో చేరిపోండి:

నేటి రోజులు చాలా భయంకరముగా ఉన్నాయి. దేవుని ఆక్రోషానికి తప్పక భయపడాలి. సత్పుర్షులను కాకుండా అల్లాహ్ తాలా మరెవరిని వట్టించుకోడు. కావున వరస్పరం ప్రేమానురాగాలతో జీవించండి, విభేదాలు, వైశమ్యాలను వదిలివేయండి. అన్ని రకాల హేళనలు, హేవగింపుల నుండి దూరముగా ఉండండి. ఎందుకనగా హేళన స్వభావం మానవున్ని సత్యం నుండి దూరం చేసి ఎక్కడి నుండో మరెక్కడికో చేర్చుతుంది. కావున పరస్పరం గౌరవంగా నడుచుకోండి. ప్రతి ఒక్కరు తమ సౌఖ్యంపై తన సోదరుని సౌఖ్యానికి ప్రాధాన్యత నివ్వండి. అల్లాహ్ తాలాతో ఒక స్వచ్ఛమైన సంధిని కుదుర్చుకొనుము. అతని విధేయతలోకి తిరిగి రమ్ము. ఈ భూమండలం అల్లాహ్ తాలా ఆక్రోషానికి గురి అవుచున్నది. పరిపూర్ణ స్థాయిలో తమ పాపములన్నింటి నుండి తౌబహ్ చేస్తూ దైవ సన్నిధిలో మోకరిల్లువారే అతని ఆక్రోషం నుండి కాపాడబడుతారు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 241-243).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(2585)హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కానుకలను స్వీకరించే వారు. మరియు కానుకలను ఇచ్చేవారు.

(2586) నూఅమాన్ బిన్ బషీర్ ఇలా ఉల్లేఖించారు. వారి తండ్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వారిని తీసుకవచ్చి "నేను నా ఈ కుమారుడికి ఒక బానిసను ఇచ్చాను" అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) "నీవు నీ ఈ కుమారుడికి ఇచ్చినట్లుగా మిగిలిన కుమారులందరికి కూడ ఇచ్చావా?" అని అడిగారు. అప్పుడు అతడు "లేదు" అని సమాధానం ఇచ్చాడు. అందుకు హుజూర్ (స) "అలాగైనచో ఆ బానిసను వెనకకు తీసుకో" అని చెప్పారు.

(2587) హజ్రత్ నూఅమాన్ బిన్ బషీర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. నా తండ్రి నాకు ఒక కానుకను ఇచ్చాడు. అందుకు అమ్రా బిన్త్ రవాహ్ రజి "నీవు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఈ విషయంలో సాక్షిగా నిలబెట్టన్నంత వరకు నేను ఈ వ్యవహారాన్ని అంగీకరించను" అని అభ్యంతరం తెల్పింది. అందువలన నా తండ్రి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని " నేను అమ్రా బిన్త్ రవాహ్ రజి ద్వారా జన్మించిన నా ఈ కుమారుడికి ఒక కానుకను ఇచ్చాను. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను సాక్షిగా నిలుపుము అని నా భార్య నాతో వాదిస్తున్నది " అని విన్నవించుకున్నారు. అందుకు హుజూర్ (స) "నీవు నీ మిగిలిన సంతానానికి కూడ ఈ విధముగానే కానుకలను ఇచ్చావా? అని అడిగారు. నా తండ్రి ఇవ్వలేదు అని సమాధానం ఇచ్చాడు. హుజూర్ (స) ఇలా అన్నారు. " అల్లాహ్ ఆగ్రహం నుండి నిన్ను నీవు కాపాడుకో. నీ కుమారులందరితో న్యాయ బద్ధముగా వ్యవహరించుము. అందుకు నా తండ్రి ఇంటికి తిరిగి వచ్చాడు. నాకు ఇచ్చిన కానుకను తిరిగి తీసుకున్నాడు.

**(బుఖారి, కితాబుల్ హిబా)**

**ఖానకాబా ఉన్నంత కాలం ముసల్మానులలో ఐక్యత ఉంటుంది.... ఈ హజ్ యాత్ర ప్రపంచానికి " నేడు కూడ ముసల్మానుల నరనరాల్లలో ఇస్లాం సజీవ రక్తం ప్రవహిస్తుంది" అనే సందేశాన్ని చాటి చెబుతుంది.**

**(గత సంచికత తరువాత)**

ఇక మక్కా విషయానికి వచ్చినచో అక్కడ ఉండేవారిపై దౌర్జన్యం చేయడం మరియు వారిని బాధించడం వలన ముసల్మానులు తమ జన్మస్థలమైన మక్కా నగరాన్ని వీడ వలసి వచ్చింది. వారికి వారి మాతృభూమి లోనే **లాఇలాహ ఇల్లల్లాహు** అని పలుకుటకు కూడ అనుమతి ఉండేది కాదు. కాని నేడు ఆ మక్కా నగరంలోనే ప్రతి ఒక్కరి నోటి వెంట **అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, లా ఇలాహ ఇల్లలాహు, (వల్లాహు అక్బర్) అల్లాహు అక్బర్ వలిల్లాహిల్ హమ్‌ద్** అనే పదాలు వెలువడుతున్నాయి. అంతేగాకా **లబ్బైక అల్లాహుమ్మ లబ్బైక, లబ్బైక లాషరీక లక లబ్బైక** అని కూడ వారు ఉచ్చరిస్తున్నారు. ఒక విధముగా చెప్పదలచినచో నిజానికి అల్లాహ్ తాలా వారి ముందు నిలబడి ఉన్నట్లుగా మరియు వారు అతనితో 'ఓ మా ప్రియమైన సంరక్షకుడా! మేము ఉపస్థితులై నాము. నీకు ఎవరు సాటిలేరు, కేవలం నీకే నీ దాసులను పిలిచే శక్తి ఉన్నది, ఓ అల్లాహ్! నీ పిలుపు విని మేము నీ సన్నిధికి చేరుకున్నామని అంగీకరిస్తున్నాము" అని పలుకుతుంటారు. ఈ విధముగా పవిత్రమైన మక్కా నగరంలో ప్రతి సంవత్సరం లక్షలాది మంది ముసల్మానులు కేవలం అల్లాహ్‌ను ఆరాధిం చుటకు మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తీసుకవచ్చిన ధర్మము నేటికి సజీవంగానే ఉన్నదని ప్రపంచానికి చాటి చెప్పడానికి మరియు హుజూర్ (స) శిష్యులు కూడ నేడు హుజూర్ (స) సందేశాన్ని ప్రపంచంలో ఎలుగెత్తి చాటిచెప్పడానికి సిద్ధముగా ఉన్నారని నిరూపించడానికి మాత్రవే ఏకమవుచున్నారు. ఈ విధముగా ఈ హజ్ యాత్ర ప్రపంచానికి " నేడు కూడ ముసల్మానుల నరనరాల్లలో ఇస్లాం సజీవ రక్తం ప్రవహిస్తుంది" అనే సందేశాన్ని చాటి చెబుతుంది. నేడు కూడ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానులు ఇస్లామీయ ప్రధాన కేంద్రమైన మక్కా నగరంలో ఏకమవుచున్నారు. ఆపై వారు తమకు ఇస్లాం మరియు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహివసల్లం పట్ల ఉన్న అనుబంధాన్ని వ్యక్తపరుస్తున్నారు. అంతేగాకా ఈ ప్రపంచంలో ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం (9వ పేజిలో)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

ఈ రోజు నేను ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణికి చెందిన కొన్ని అంశాలను గూర్చి ప్రస్తావించుతాను. ఈ భవిష్యవాణి పూర్తి గావించబడినందున ప్రతి సంవత్సరం జల్సాలను నిర్వహించుకుంటామని ప్రతి అహ్మదీయునికి తెలుసు. ఇది 20 ఫిబ్రవరి 1886 నాటి భవిష్యవాణి. ఇందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వివిధ ప్రత్యేకతలు కల్గిన ఒక కుమారుడి జననంను గూర్చిన భవిష్యవాణి గలదు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్హు 12 జనవరి 1889లో జన్మించారు. మరొక విషయమేమనగా ఏ జమాఅత్ సభ్యులకైతే ఈ ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి అంటే ఏమిటి? అనే విషయం తెలియదో వారు ముందు తెలుసుకొని తమ పిల్లలకు తెలియజేయాలి, నచ్చజెప్పాలి. ఇది చాలా గొప్ప భవిష్యవాణి, పూర్వపు గ్రంథాలలో ఉన్నటు వంటి ఆయా కాలపు ప్రవక్తలు చేసిన భవిష్యవాణులు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాల ఆధారముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఈ ప్రకటన చేయమని ఆదేశించాడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి 52 సంవత్సరాల ఖిలాఫత్ కాలంలోని ప్రతి రోజు ఈ భవిష్యవాణి ఎంతో గొప్పగా పూర్తిగావడాన్ని బహిర్గతం చేస్తుంది. నిజానికి అహ్మదీయులు ఈ భవిష్యవాణి పూర్తిగావించ బడిందని ఆధారాలు చూపిస్తున్న కూడ ఇప్పుడు నమ్మని వారిలో ఎవరైన మన వ్యతిరేకులు "ఈ భవిష్యవాణి పూర్తి గావించబడిందనడానికి ఖచ్చితమైన ఆధారమును చూపండి." అని అంటూనే ఉంటారు. ఇలాంటి ఆరోపణదారులది మొండి వైఖరి మాత్రమే.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్హు ప్రాపంచిక విద్యాపరంగా చూసినచో 10వ తరగతి కూడ ఉత్తీర్ణులు కాలేదు. అయినా కూడ అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు వారిని విజ్ఞానంతో సత్కరించాడు. ఈ విషయాన్ని అన్యులు కూడ అంగీకరించకుండా ఉండలేరు.

ముసల్మానులకు చెందిన ఒక ఖుర్ఆన్ విశ్లేషకుడే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి విజ్ఞాన పరంగా వెల్లడించిన ఖుర్ఆన్ వాస్తవాలు, భావాలు, విశ్లేషణలు, బోధనలు అనువాదాలు ఒక ప్రత్యేక స్థానమును, విశిష్టతలను కల్గియున్నాయని అంగీకరిస్తున్నాడు. సిద్ధాంత పరమైన విభేదాలు ఎన్ని ఉన్నప్పటికి వారు తమకు తాము సత్యవంతులుగా భావించుకున్నందునే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఖుర్ఆన్ సేవలను మరియు ఇస్లామీయ సేవలను కొనియాడకుండా ఉండ లేక పోయారు.

పాకిస్థాన్‌లో అహ్మదీయ ముస్లిం సమాజంపై మళ్ళీ వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఎన్నికలలో ఓటమిని చవిచూసిన లేదా ఆశించిన ఫలితాలు సాధించని రాజకీయ నాయకులు మరియు మతపెద్దలు గణనీయమైన సంఖ్యలో అహ్మదీయులను అసమ్మతిని వ్యాప్తి చేయడానికి మరోసారి లక్ష్యంగా చేసుకుంటున్నారు.

యెమెన్‌లోని అహ్మదీయుల కోసం కూడా హృదయపూర్వకంగా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లా వారి పరిస్థితులను సులభతరం చేయుగాకా!. వారిలో చాలా మంది తమ విశ్వాసం కొరకు బందిఖానాలో జీవితాన్ని సహిస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా వారికి సత్వర విడుదలను ప్రసాదించుగాకా!.

పాలస్తీనియన్ల కోసం కూడా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లా వారిపై తన దయను ప్రసాదించి, శక్తివంతమైన దేశాలు వారికి చేసిన అన్యాయాల నుండి వారిని విడిపించును గాకా!.

**"సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 23 ఫిబ్రవరి 2024 (23 తబ్లీఘ్ 1403) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ టిల్‌ఫోర్డ్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం"**

ఈ జుమా ప్రసంగంను అల్ ఫజల్ ఇంటర్నేషనల్ లండన్ సౌజన్యంతో బదర్ ప్రచురిస్తుంది.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

ఈ రోజు నేను ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణికి చెందిన కొన్ని అంశాలను గూర్చి ప్రస్తావించుతాను. ఈ భవిష్యవాణి పూర్తి గావించబడినందున ప్రతి సంవత్సరం జల్సాలను నిర్వహించుకుంటామని ప్రతి అహ్మదీయునికి తెలుసు. ఇది 20 ఫిబ్రవరి 1886 నాటి భవిష్యవాణి. ఇందులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు వివిధ ప్రత్యేకతలు కల్గిన ఒక కుమారుడి జననంను గూర్చిన భవిష్యవాణి గలదు. కాని ఈ అంశంను గూర్చి ప్రస్తావించడానికి ముందు నేను పిల్లలకు మరియు కొంత మంది యువకులకు వారి ప్రశ్న అనగా "మనం పుట్టిన రోజు జరుపుకోనప్పుడు మరి ఎందుకు మనం హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిగారి పుట్టిన రోజును జరుపుకుంటున్నాము?" కు సమాధానం ఇవ్వాలనుకుంటున్నాను. గతంలో కూడ నేను ఈ విషయాన్ని తెలిపాను.

ఈ విషయంలో స్పష్టముగా తెలుసుకోవలసిన విషయమేమనగా, నేను ముందుగానే తెలిపాను. ఎన్నో సార్లు ఇందుకు సమాధానంను ఇచ్చాను. మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ రజి గారి పుట్టిన రోజును మనం ఎక్కడ జరుపుకోము. ఇది భవిష్యవాణి పూర్తిగావించబడినందున జరుపుకునే జల్సా మాత్రమే.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్హు 12 జనవరి 1889లో జన్మించారు. మరొక విషయమేమనగా ఏ జమాఅత్ సభ్యులకైతే ఈ ముస్లేహ్ మౌవూద్ భవిష్యవాణి అంటే ఏమిటి? అనే విషయం తెలియదో వారు ముందు తెలుసుకొని తమ పిల్లలకు తెలియజేయాలి, నచ్చజెప్పాలి. ఇది చాలా గొప్ప భవిష్యవాణి, పూర్వపు గ్రంథాలలో ఉన్నటు వంటి ఆయా కాలపు ప్రవక్తలు చేసిన భవిష్యవాణులు మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాల ఆధారముగా అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను ఈ ప్రకటన చేయమని ఆదేశించాడు.

ఇది చాలా పెద్ద భవిష్యవాణి. దీని మొదటి భాగాన్ని నేను ఇక్కడ ప్రస్తావించుతాను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: ' ' సర్వాధికారి, గౌరవోపేతుడు, అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి అయిన అల్లాహ్ జల్ల షాఅనహు తన సువార్తవాణి ద్వార నన్ను ఇట్లు సంభోదించెను.

నీవు నన్ను యాచించిన విధముగానే నేను నీకొక కరుణా ప్రపూర్ణ సంకేతమును ఇచ్చెదను. కనుక నేను నీ విన్నపములన్నింటిని ఆలకించితిని, నీ దుఆలన్నింటిని నా కరుణా స్వభావంతో ఆమోదించితిని, నీ ఈ ప్రయాణం (అనగా హోషియార్‌పూర్ మరియు లుధియానా ప్రయాణము) ను నీ కొరకు శుభకరముగా చేసితిని. కనుక ఈశ్వరత్వం, దయానుగ్రహం, సామీప్యములతో కూడిన చిహ్నము నీకివ్వబడును. అనుగ్రహం, ఉపకార గుర్తు నీకు ప్రసాదించబడును. జయవిజేయ కృతార్థ భాగ్యము నీకు లభించును. ఓ విజేయుడా, నీకు శాంతి చేకూరుగాకా!. అల్లాహ్ ఇట్లు తెలిపెను. జీవితమును కోరువారు మరణ పిడికిలి నుండి విముక్తి పొందెదరు. సమాధులలో అణిగి ఉన్నవారు బయటపడుదురు. తద్వారా ఇస్లాం ధర్మపు గొప్పదనము, అల్లాహ్ వాక్యముల విశిష్టత ప్రజలపై బహిర్గతమగును. ఫలితముగా సత్యము తన శుభములన్నింటితో వెలుగొందును, అసత్యం తన సర్వ అశుభములతో పరుగిడును. ప్రజలు నేనే సర్వాధికారుడినని, కోరినది చేయగల సమర్థుడనని గ్రహించెదరు. నేను నీ వెంటే ఉన్నానని వారు నమ్ముదురు. అల్లాహ్ ఉనికిని విశ్వసించని వారికి, మరియు దేవుని ధర్మమును, అతని గ్రంథమును, అతని పావనుడైన సందేశహరుడు ముహమ్మద్ ముస్తఫా (సల్లల్లాహు అలైహి వసల్లం)ను నిరాకరణ, హేళన దృష్టితో చూసే వారికి ఒక స్పష్టమైన సంకేతము లభించును. అపరాదుల దారి బహిర్గతమగును. కనుక నేను నీకు ఒక శుభవార్తనిచ్చుచున్నాను. ముఖవర్చస్సు, పవిత్రత గల ఒక బాలుడిని నీకు ప్రసాదించెదను. ఒక మేధో మధస్సు గల సేవకుడు (బాలుడు) నీకివ్వబడును. ఆ బాలుడు నీ కణాలతో నీ కుటుంబములో నీ సంతానముగా జనించును. అతి సుందరుడు, పావనుడైన బాలుడు మీ అతిథిగా వచ్చును. అతని నామము అన్మవాయీల్, బషీర్ అని గలదు. అతనికి పరిశుద్ధ ఆత్మనివ్వబడును. అతడు మలిన రహితుడు. అతడు దైవ తేజస్సు గలవాడు. ఆకాశము నుండి వచ్చు అతడు శుభకరుడు. అతనికి తోడుగా అనుగ్రహం ఉండును. అతని రాకతోనే అది వచ్చును. అతడు ఆడంబరుడై, వైభవోపేతుడై, సుసంపన్నుడై ఉండును. అతడు ప్రపంచమునకు వచ్చి తన ప్రాణదాత నైజము, పరిశుద్ధాత్మ శుభములతో అనేకులకు రోగముల నుండి స్వస్థత కల్పించును. అతడు దైవోచ్చరుణుడు. ఎందుకనగా దేవుని దయ, అభిమానం అతనిని స్మరణోచ్చ వచనముగా పంపెను. అతడు చాలా మేధావుడు, వివేకవంతుడు. హృదయ గంభీరుడై, అంతర్గత, బహిర్గత విద్యల ప్రావీణ్యుడై ఉండును. అతడు మూడును నాలుగు చేయును. (దీని అర్థం తెలియలేదు) సోమవారము అతి శుభప్రదమైన సోమవారమగును. మజ్‌హరుల్ అవ్వలి వల్ ఆఖిరి మజ్‌హరుల్ హఖ్ఖి వల్ ఆలాయి కఅన్నల్లాహ్ నజ్జల మినస్సమాయి.

అతని అవతరణ చాలా శుభ ప్రదమైనదిగా, అల్లాహ్ మహత్యము బహిర్గతమగుటకు కారణమగును. ప్రకాశం వెదజల్లును. అల్లాహ్ తన సమ్మతమైన సువాసనతో అతనికి పరిపూర్ణతను నొసంగెను. మేము అతనిలో మా ఆత్మను వేయుదుము. దేవుని అండ అతనికి ఎల్లప్పుడు ఉండును. అతడు త్వరత్వరగా పెరుగును. బందీల విమోచనమునకు అతడు కారకుడగును. అతని కీర్తి భూమి అంచుల వరకు వ్యాపించును. జాతులు అతనితో శుభములు పొందును. వకాన అమ్రన్ మఖ్జియా అప్పుడు తమ ఆత్మ బింధువు ఆకాశము వైపుకు తీసుకోబడును. (ఆయినా కమాలాతే ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 5, పుట 647)

ఇంత పెద్ద భవిష్యవాణికి చెందిన కొన్ని చిన్న ఆంశాలు ఇవి. మరల మనం చూశాము. అల్లాహ్‌తాలాతో సమాచారంను పొంది హుజూర్ (అ) ప్రకటించిన వ్యవధిలోనే ఆ కుమారుడు జన్మించాడు. అంతేగాకా ఆ భవిష్యవాణికి చెందిన 50 నుండి 52కు చెందిన ఆంశాలకు ప్రతీకగా నిలిచారు. మొత్తానికి నేను తెల్పినట్లుగా కేవలం రెండు మూడు ఆంశాలను మాత్రమే ఈ భవిష్యవాణికి చెందినవి ప్రస్తావించుతాను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి 52 సంవత్సరాల ఖిలాఫత్ కాలంలోని ప్రతి రోజు ఈ భవిష్యవాణి ఎంతో గొప్పగా పూర్తిగావడాన్ని బహిర్గతం చేస్తుంది. నిజానికి అహ్మదీయులు ఈ భవిష్యవాణి పూర్తిగావించ బడిందని ఆధారాలు చూపిస్తున్న కూడ ఇప్పుడు నమ్మని వారిలో ఎవరైన మన వ్యతిరేకులు “ఈ భవిష్యవాణి పూర్తి గావించబడిందనడానికి ఖచ్చితమైన ఆధారమును చూపండి.” అని అంటూనే ఉంటారు. ఇలాంటి ఆరోపణదారులది మొండి వైఖరి మాత్రమే. వాస్తవానికి చూసినచో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి కాలంలో అహ్మదియ్యా జమాఅత్ యొక్క అభివృద్ధి కూడ నేను ముందుగా తెల్పినట్లు ఈ భవిష్యవాణి సత్యతకు ఒక స్పష్టమైన నిదర్శనం. మొత్తానికి భవిష్యవాణిని ఆధారం చేసుకోని ఏయే అంశాలను నేను ప్రస్తావించాలనుకుంటున్నానో వాటికి న్యాయబద్ధులైన వ్యక్తుల సాక్ష్యాలున్నాయి. వారికి జమాఅత్‌తో ఎలాంటి సంబంధమే లేదు. ఆ న్యాయబద్ధులు భారత దేశ ఉపఖండంలోనే చాలా ప్రాముఖ్యతను సంతరించుకున్నారు.

ఈ క్రమంలోనే మౌలాన గులాం రసూల్ సాహెబ్ మహర్ అనే ఒక ప్రఖ్యాత వ్యక్తి ఉన్నారు. వీరు అనగా మౌలాన గులాం రసూల్ సాహెబ్ గారు 1885లో జలంధర్‌లో జన్మించారు. వీరు ఒక పరిశోధకులు, ఒక రచయిత, ఒక సాంస్కృతిక వేత్త, ఒక పాత్రికేయులు, ఒక చరిత్రకారులుగా పేరుగడించారు. జమీందార్ అనే పత్రికలో పని చేసేవారు. ఆ తరువాత కాలంలో మౌలాన అబ్దుల్ మజీద్ సాలిక్ తో కలిసి ఇన్కలాబ్ పత్రికను లాహోర్ నుండి ప్రారంభించారు. 20 మరియు 25 డిసంబర్ 1966లో షేక్ అబ్దుల్ మాజిద్ సాహెబ్ లాహోర్ గారు మౌలానా గారిని మర్యాద పూర్వకముగా కలిసారు. ఆ సంభాషణల పరంలో మౌలానా గులాం రసూల్ మెహర్ గారు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిను గూర్చి ఈ విధముగా తెలిపారు. మీ జమాఅత్‌కు చెందిన ఏ సాహిత్యపు రచనలలో అంతటి మహానుభావుడి సంపూర్ణ కార్యనిర్వాహణను గూర్చి ఎలాంటి సమాచారం లభించడం లేదు. మేము వారిని చాలా దగ్గరి నుండి చూశాము. ఎన్నోసార్లు కలిచాము. వ్యక్తిగతముగా కూడ చాలా ఆలోచనలు చేశాము. ముస్లిం సమాజం కోసం వారు తమ అస్థిత్వంను పూర్తి స్థాయిలో అంకితం చేశారు. మరల ఇలా తెలిపారు. ఒకసారి రాత్రికి రాత్రియే ఖాదియాన్‌కు వెళ్ళి హజ్రత్ సాహెబ్‌తో సలహాలు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. ఆ ప్రయాణం ఇప్పటికి నా కళ్ళలో కదలాడుతుంది. మానవ సమాజం కోసం ఆ మహోన్నతుని హృదయంలో చాలా తపన ఉన్నది. అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మనస్సులో. ముస్లిం సమాజ ప్రయోజనాలు మరియు ప్రగతికి చెందిన విషయాలలో వారు ఇచ్చే సలహాలు, ఆచరణయోగ్యమైన విధానాలు మా ఉత్సాహాన్ని రెట్టింపు చేసేవి. ఇలాంటి సందర్భాలలో వారి నడవడిక సమాజ దృక్పథంతో కోట్టుమిట్టాడుతూ ఉండేది. వారిలో అసలు వర్గభావజాలమే మచ్చుకు కూడ లేదు. మిర్జా గారు చాలా మేధస్సు గలవారు.

భవిష్యవాణిలో వారు చాలా గొప్ప మేధావులు అని పేర్కొన్న విషయాన్ని అహ్మదీయేతరులు కూడ బలపర్చుతు సాక్ష్యానిస్తున్నారు.

మరల వారు తమ సంభాషణల పరంపరను కొనసాగిస్తూ ఇలా అన్నారు. భారతదేశం మరియు పాకిస్తాన్‌లలో క్రియాశీలకమైన రాజకీయాలలో మిర్జా సాహెబ్ గారి మేధస్సు పని చేసినంతగా మరే రాజకీయ, ధార్మిక నాయకుని మేధస్సు పని చేసినట్లుగా నేను ఎన్నడు చూడలేదు. నిస్వార్థమైన సలహాలు, స్పష్టమైన సూచనలు, నిర్దిష్టమైన విధానాలపై ఆచరణ వంటివి వారి ప్రత్యేకతలు. వారి మరణంపై నాకు చాలా బాధ కల్గింది. మరల ఇలా తెలిపారు. నేను పానిపత్‌కు చెందిన ఇస్మాయిల్ గారికి సానుభూతితో కూడిన లేఖను పంపించాను. ఇస్మాయిల్ గారు హజ్రత్ సాహెబ్‌ను గూర్చి సానుభూతికి చెందిన వాఖ్యాలను ప్రచురించవచ్చునని కూడ ఆ లేఖలో వ్రాసాను.

మరల ఇలా తెలిపారు. విచారకరమైన విషయమేమనగా, ముసల్మానులు మిర్జా సాహెబ్‌ను సరిగా గౌరవించలేదు. తీవ్రమైన వ్యతిరేకత ఉన్నప్పటికి కూడ మిర్జా సాహెబ్ బాధపడడాన్ని, బాధతో బిగిసిపోవడాన్ని నేను ఎన్నడు చూడలేదు. మిర్జా సాహెబ్ గారి మనస్సులోని తేజస్సు ఎల్లప్పుడు వెలుగొందుతూనే ఉంటుంది.

మేము నిరాశ, నిస్పృహలతో వారిని కలిసేందుకు వెళ్ళుతుండేవారము. కాని బయటికి వచ్చే సమయంలో మాకు నిరాశయే లేదు, మేము మా లక్ష్యంలో విజయం సాధించాము అన్నట్లుగా వచ్చేవారము. బలమైన ఆధారమును ఇచ్చేవారు. ఆచరణయోగ్యమైన విషయాలను తెలిపేవారు. అంతేగాకా అన్ని రకాల త్యాగాలు, సహాయాలను కూడ అందించుటకు ముందుకు వచ్చేవారు. అందువలన మాలో కూడ ధైర్యం మరియు సహసం, ఉత్సాహాలు రెట్టింపు అయ్యేవి. (ఖాలిద్ మాసపత్రిక, సయ్యదినా ముస్లిహ్ మౌవూద్ ప్రత్యేక సంచిక జూన్ మరియు జులై 2008, పేజి 325-326)

మరల లాల కన్వర్‌సేయిన్ గారు మాజి ప్రధాన న్యాయమూర్తులు కశ్మీర్ హుజూర్ రజిను గూర్చి తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించారు. లాల కన్వర్ సేయిన్ గారు లాల భీమ్‌సేయిన్ గారి కుమారులు. వారు హజ్రత్ ఖలీఫతుల్

మసీహుస్సాని రజి గారి ఉపన్యాసం "ప్రపంచ భాషలలో అరబి భాష యొక్క స్థానం " ను గూర్చి మరియు సభాధ్యక్షులకు కృతజ్ఞతలు తెల్పుచూ ఆంగ్లములో ఎంతో ప్రభావవంతముగా ఉపన్యసించారు. ఆ ఉపన్యాసపు సారంశమేమనగా, (హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిగారి ఒక ప్రసంగాన్ని విన్న తరువాత ఇలా అన్నారు.) ఈరోజు ప్రసంగీకుడు అరబి భాష యొక్క ప్రాధాన్యతపై ఎంతో ఆసక్తికరమైన మరియు విజ్ఞానవంతముగా ఉపన్యసించారు. ఆ ఉపన్యాసాన్ని విన్న తరువాత నాకు చాలా సంతోషం కల్గింది. నాకు వ్యక్తిగతంగా కూడ వారితో పరిచయాలు ఉ ండడం వలన ఇంకా ఎక్కువ ఆనందంను కల్గించింది. మరొక విషయానికి వచ్చినచో వారి తండ్రిగారి నుండి మా తండ్రిగారు అరబి బాషను నేర్చుకున్నారు. లాల సాహెబ్ గారి తండ్రి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నుండి అరబి నేర్చుకున్నారు. మరల ఇలా అన్నారు. నేను ప్రసంగాన్ని వినడానికి వచ్చినపుడు "పూర్వీకులు ప్రస్తావించిన విధానమునకు అనుగుణముగా ఈ ప్రసంగాన్ని కూడ ప్రసంగించబడును" అని ఆలోచించాను. మరల ఇలా అన్నారు. ఒక అరబ్ దేశస్తుడిని అరబ్ భాషకు ఉన్నటు వంటి ప్రాధాన్యతను గూర్చి అడుగగా, అతడు దాని ప్రాధాన్యతకు చెందిన మూడు కారణాలను ఈ విధముగా తెలిపాడు. మొదటిది, నేను అరబ్‌కు చెందినవాడిని. ఇది కూడ అరబి భాష యొక్క ప్రాధాన్యత. రెండవది ఖుర్‌ఆన్ మజీద్ అరబి భాషలో అవతరించింది. సరే దీనిని స్వీకరించుదాము. మూడవది స్వర్గంలో కూడ అరబి భాషయే కొనసాగుతుంది. మరల ఇలా అన్నాడు. బహుశా ఇలాంటి విషయాలు అరబి భాష యొక్క ప్రాధాన్యతను గూర్చి తెల్పడం జరుగుతుంది అని భావించాను. కాని ఇక్కడ ప్రసంగించబడిన ప్రసంగాన్ని చూసినచో అది చాలా విజ్ఞానవంతముగా, తాత్వికముగా ఎంతో వైభవమును కల్గియున్నది. నేను జనాబ్ మిర్జా గారికి ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, నేను వారి ప్రసంగపు ఒక్కొక్క అక్షరాన్ని ఎంతో శ్రద్ధతో, చాలా ఆసక్తితో విన్నాను. నేను ఈ ప్రసంగం నుండి చాలా మాధుర్యాన్ని మరియు ప్రయోజనాన్ని పొందాను. ఈ ప్రసంగపు ప్రభావం చాలా కాలం వరకు నా మనస్సులో నిలుస్తుందని నేను ఆశిస్తున్నాను. (తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 6, పుట 181)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు ప్రాపంచిక విద్యాపరంగా చూసినచో 10వ తరగతి కూడ ఉత్తీర్ణులు కాలేదు. అయినా కూడ అల్లాహ్ తాలా తన వాగ్దానం మేరకు వారిని విజ్ఞానంతో సత్కరించాడు. ఈ విషయాన్ని అన్యులు కూడ అంగీకరించకుండా ఉండలేరు.

అమెరికాకు చెందిన ఒక ఫాద్రిగారి అభిప్రాయాన్ని కూడ వినండి. ఈ విషయాన్ని షేక్ ఇస్మాయిల్ పానిపత్ గారు ఇలా వివరించారు. మౌల్వీ ఉమరొద్దీన్ సాహెబ్ షీమ్లా గారు ఒకానొక సందర్భములో నాకు ఈ విషయాన్ని వినిపించారు. ఇలా అన్నారు. హుజూర్ ఖలీఫాగా నియమించబడిన కొన్ని నెలల తరువాత అనగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారు 1914లో ఖలీఫాగా ఎన్నుకోబడ్డారు. ఆ తరువాత కొన్ని నెలలకు అమెరికాకు చెందిన చాలా ప్రఖ్యాత ఫాద్రి ఒకరు ఖాదియాన్‌కు వచ్చాడు. అతడు చాలా గొప్ప విజ్ఞానవంతుడు. తనకు ఉన్నటు వంటి విజ్ఞానంను చాలా గర్వముగా భావించేవాడు. ఖాదియాన్ చేరుకున్న తరువాత అతడు మా ముందు కొన్ని ధార్మిక పరమైన అంశాలను ప్రస్తావించాడు. అవి చాలా ముఖ్యమైనవి మరియు ఆంతర్యమును కల్గియున్నవి. ఆపై ఇలా అన్నాడు. నేను అమెరికా నుండి ఇక్కడి వచ్చిన కారణమేమనగా, నేను ముసల్మానులకు చెందిన అన్ని వర్గీయుల సమావేశాలలో ఈ ప్రశ్నలను అడిగి చూశాను. కాని నేటి వరకు గొప్పవారిగా చెప్పుకుంటున్న ముసల్మానులకు చెందిన ఏ విద్యావంతుడు సంతృప్తి కరమైన సమాధానాలను ఇవ్వలేదు. కావున నేను ప్రశ్నలను మీ ఖలీఫా ముందు కూడ వినిపించడానికి ప్రత్యేకముగా వచ్చాను. ఖలీఫా గారు ఈ ప్రశ్నలకు ఎలాంటి సమాధానం ఇస్తారో చూడాలి అని అన్నారు. ఈ ఘటనను తెల్పువారు ఇలా అన్నారు. ప్రశ్నలు ఎంతో సమస్యాత్మకంగాను, విచిత్రముగాను ఉన్నాయి. కావున వాటిని వినగానే నాలో కల్గిన ఆలోచన ఏమిటనగా, హజ్రత్ సాహెబ్ యుక్త వయస్సులో ఉన్నారు. ధార్మికపరమైన బోధనలు ఏవియును ప్రత్యేకముగా నేర్చుకోలేదు. వయస్సు కూడ చిన్నది. అవగాహన కూడ చాలా తక్కువగా ఉన్నది. ఈ ప్రశ్నలకు సమాధానం అస్సలు ఇవ్వలేరు. అప్పుడు అహ్మదియ్య జమాఅత్‌కు చాలా పెద్ద తలవంపు వస్తుంది. ప్రపంచం మొత్తం చెడ్డ పేరు వస్తుంది. ఎందుకనగా హజ్రత్ సాహెబ్ ఈ ప్రశ్నలకు సమాధానం ఇవ్వనిచో ఈ అమెరికా ఫాద్రి తిరిగి వెళ్ళి అహ్మదీయుల ఖలీఫా ఏమి తెలియదు, క్రైస్తవ ధర్మంనకు పోటిగా ఏ మాత్రం నిలుబడలేదు, అతడు పేరుకే ఖలీఫా, విజ్ఞానం ఏమియు లేదు అని ప్రపంచం మొత్తం ప్రచారం చేస్తాడు. మరల ఇలా తెలిపాడు. ఈ పరిస్థితిని తలచుకొని నేను చాలా ఆందోళనకు గురైనాను. కావున ఆ అమెరికన్ ఫాద్రి హజ్రత్ సాహెబ్‌ను కలవకూడదని, ఏదో రకముగా తిరిగి వెళ్ళిపోవాలని నేను చాలా ప్రయత్నించాను. కాని నేను నా ప్రయత్నంలో విజయం సాధించలేక పోయాను. ఆ అమెరికన్ ఫాద్రి నేను తప్పకుండా ఖలీఫాను కలిసినాకే వెళ్ళుతాను అని పట్టు పట్టిబట్టి కూర్చున్నాడు. ఏమి చేయలేక నేను హజ్రత్ సాహెబ్ వద్దకు వెళ్ళి " ఒక అమెరికన్ ఫాద్రి వచ్చాడు. అతడు మిమ్ములను ఏవో ప్రశ్నలు అడుగుతాడట!. ఇప్పుడు ఏమి చేయాలి?" అని విన్నవించుకున్నాను. అందుకు హజ్రత్ సాహెబ్ ఏ మాత్రం ఆలోచించకుండా వెంటనే అతనిని పంపించండి అని అన్నారు. చివరికి నేను అతనిని తీసుకొని వెళ్ళాను. హజ్రత్ సాహెబ్‌కు అతనిని పరిచయం చేశాను. ఇరువురి మధ్యలో అనువాదకుడిగా నేనే ఉన్నాను. అతడు ఆంగ్లములో ప్రశ్నిస్తున్నాడు. హజ్రత్ సాహెబ్ ఉర్దూలో సమాధానం ఇస్తున్నారు. ఇతడు అనువాదం చేస్తున్నాడు. మరల ఇలా తెలిపాడు. ఈ అమెరికన్ ఫాద్రి ముందుగా కొన్ని సాంప్రదాయక బద్ధమైన అంశాలను గూర్చి మాట్లాడిన తరువాత హజ్రత్ సాహెబ్‌ను తన ప్రశ్నలను అడిగాడు. వాటి అనువాదంను నేను హజ్రత్ సాహెబ్‌కు వినిపించాను. హజ్రత్ సాహెబ్ ఎంతో నిర్మలత్వంతో ఆ ప్రశ్నలన్నింటిని విన్నారు. ఆ తరువాత వాటికి సంతృప్తి కరమైన సమాధానాలను ఇచ్చారు. నేను వాటిని విని ఆశ్చర్యపోయాను. అట్టి ప్రశ్నలకు హజ్రత్ సాహెబ్ ఇంత గొప్పగా, విజ్ఞానవంతముగా సమాధానాలు ఇస్తారని నేను అనుకోలేదు. ఎప్పుడైతే నేను ఆ సమాధానాలను ఆంగ్లములో ఆ అమెరికన్ ఫాద్రి వినిపించగా ఆ అమెరికన్ ఫాద్రి చాలా ఆశ్చర్యపోయాడు. ఆపై ఇలా అన్నాడు. నేను ఇప్పటి వరకు ఇలాంటి వివేక వంతమైన, ఆధారపరమైన సమాధానాలనునే ముసల్మానుడి నుండి వినలేదు. మీ ఖలీఫా చాలా గొప్ప విజ్ఞానవంతులని, ధార్మిక ప్రపంచంపై వారికి చాలా గొప్ప అవగాహన ఉన్నదని తెలుస్తుంది అని తన అభిప్రాయాన్ని వెల్లడించి అతడు ఎంతో గౌరవముగా హజ్రత్ సాహెబ్ చేతికి ముద్దుపెట్టి అక్కడి నుండి వెళ్ళిపోయాడు

(తారేఖే అహ్మదియ్యత్, సంపుటి 4, పుట 163-164)

భవిష్యవాణి ఈ ఇంత వైభవముగా పూర్తి గావించబడింది. తనకు తాను గొప్ప విద్యావేత్తనని భావించుకునే ఒక ఫాద్రి కూడ ఇస్లాం యొక్క ఔనత్యాన్ని కొనియాడినాడు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక పుస్తకం గలదు. దాని పేరు "నెహ్రూ రిపోర్టు మరియు ముసల్మానుల సమస్యలు" ఈపుస్తకంను గూర్చి ఒక ప్రముఖుడు తన అభిప్రాయాన్ని ఈ విధముగా తెల్పినాడు: " హుజూర్ గారి ఆనాటి సమయస్ఫూర్తి తో కూడిన నిర్ణయం పట్ల ముసల్మానులలో ఉన్నత వర్గానికి చెందినవారు ఎంతో కృతజ్ఞతతో వ్యవహరించారు. అంతేగాకా రాజకీయ పరమైన ముస్లిం ప్రాంతాలలో ఆ నిర్ణయాన్ని ఎంతో ఎక్కువగా ఇష్టపడ్డారు. గొప్ప గొప్ప ముస్లిం నాయకులు కూడ ఎంతో గొప్పగా ఆ నిర్ణయాలను ప్రశంసించారు. హజ్రత్ ఇమాం జమాఅత్ అహ్మదియ్య గారు ముసల్మానులకు అత్యవసరమైన సమయంలో చేయుతను అందించారు అని కొనియాడారు. ఈ క్రమంలోనే చాలా మంది హజ్రత్ ముఫ్తి ముహమ్మద్ సాధిఖ్ రజిగారితో ఇలా అన్నారు. " అసలైన మరియు నిజమైన కార్యక్రమాలను మీ జమాఅత్‌యే చేపట్టుచున్నది. మీ జమాఅత్‌లో ఉన్నటు వంటి వ్యవస్థలను చూసినచో అవి మరెక్కడ కూడ కనిపించవు. " కలకత్తాకు చెందిన ఒక స్వచ్ఛమైన అహ్మదియ్య మిత్రుడు మిస్టర్ దౌలత్ ఖాన్ గారు, బి.ఏ ఎల్ ఎల్ బి జాయింట్ ఎడిటర్ " సుల్తాన్ " పత్రిక కు చెందినవారు ఈ అంశాన్ని బెంగాల్‌లో అనువాదిస్తూ ఒక చిన్నపాటి అందమైన పుస్తకరూపంలో ప్రచురించారు. బెంగాల్ ప్రజలు ఆ పుస్తకాన్ని ఎంతగానో ఆదరించారు. ఒక విద్యావంతుడైన మరియు అహ్మదీయేతరుడైన మిత్రుడు నెహ్రూ రిపోర్టుపై గల చర్చాంశాన్ని చదివిన తరువాత ఎంతగానో ప్రభావితుడై ఇస్లాం అభివృద్ధి కార్యదర్శి పేరున ఒక లేఖను వ్రాసాడు. " హజ్రత్ ఖలీఫా సాహెబ్‌ను చూడాలని, వారిని కలవాలని నా మనస్సు ఎంతగానో కోరుకుంటుంది. ఎందుకనగా నా మనస్సులో వారికి చాలా గౌరవప్రదమైన స్థానం ఏర్పడింది. ........ మీరు నాపై దయచూపుతు నా తరుపున హజ్రత్ సాహెబ్ గారి సన్నిధికి సలాంలు తెలియజేయండి. అంతేగాకా ఒక సేవకుని తరుపున అభినంధనలను స్వీకరించండి అని విన్నవించండి. ఎందుకనగా నేడు ఎన్నో కష్టాలను ఎదుర్కొంటున్న

ఇస్లాంను కాపాడం కోసం ఎంతో గొప్ప విధానమును ఎంచుకున్నారు. మీరు కేవలం ధర్మాన్ని కాపాడడమే కాకుండా రాజకీయ వ్యవహారంలో కూడ మీరు ముసల్మానులకు మార్గదర్శకాలనిస్తున్నారు. నేను నేహ్రూ రిపోర్టు విషయంలో హజ్రత్ సాహెబ్ గారి అభిప్రాయాలను చదివాను. ఆ అభిప్రాయాలు మీ గౌరవాన్ని నా మదిలో పదిలం చేశాయి. నేను మిమ్ములను ఒక ధార్మిక విజ్ఞానవేత్తగానే కాకుండా ఎంతో నేర్పుగల రాజకీయ నాయకుడిగా కూడ స్వీకరిస్తున్నాను. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 5, పుట 71-72)

సియాసత్ అనే వార్త పత్రిక లాహోర్ నుండి ప్రచురించబడుతుంది. 2 డిసంబర్ 1930లో వారు ఇలా ప్రచురించారు. " ధార్మిక పరమైన విభేదాలను ప్రక్కనపెట్టి చూసినచో గౌరవనీయులైన బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ గారు రచన మరియు వ్యాసాల ప్రపంచంలో వారు చేసిన సేవలు ఎంతో గొప్పవని, ఎంతో ప్రయోజనకరమైనవని అవన్నియు ప్రశంసించబడుటకు అర్హత కల్గినయే అని తెలియజేస్తున్నాము. అంతేగాకా రాజకీయ పరంగా వారు తమ జమాఅత్‌ను ఇతర ముసల్మానుల వర్గీయులతో కలిసి నడిపించిన విధానము మరియు ఆచరణాత్మకమైన విధానాలను రూపొందించి, వాటిని తమ నాయకత్వంలో ఎంతో విజయవంతముగా తీర్చిదిద్దడం వంటివి ప్రతి న్యాయబద్ధమైన ముసల్మానుడు, సత్యాన్వేషణ గల ప్రతి మానవుడు ఆయా విధానాలను ప్రశంసించకుండా ఉండలేరు.

వారి రజి రాజకీయ విధానం పట్ల నాటి కాలమే ప్రేరేపితమైనది. నేహ్రూ రిపోర్టుకు భిన్నముగా ముసల్మానులను ఏకం చేయడంలో మరియు సైమన్ కమీషన్ ముందు ముసల్మానుల ఆకాంక్షలను విన్నవించుకోవడం వంటి వ్యవహారములలో , నేటి కాలపు సమస్యలను ఇస్లామీయ కోణంలో పరిష్కరించుకొను ఆధారాలను చర్చించడం మరియు ముసల్మానుల హక్కులకు ప్రాధాన్యతను కల్పించడం కోసం అనేక పుస్తకాలను రచించడంలో " అనగా ఆధారపూరితమైన పుస్తకాలను రచించి ప్రచురింపజేయడంలో " వారు ఎన్నో ప్రశంసనీయమైన కార్యక్రమాలను చేపట్టారు. ఇప్పుడు చర్చించు పుస్తకరం సైమన్ కమీషన్ నివేధికను దృష్టియందుంచుకొని ఆంగ్లేయ భాషలో వ్రాయడం జరిగింది. ఆ పుస్తకాన్ని ఆధ్యాయణం చేయడం ద్వారా వారి అవగాహన మరియు పరిజ్ఞానపు విశాలత ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. వారి వివరణాత్మక విధానం ఆకర్శించునట్లుగా ఉంటుంది. వారు చాలా తేలికైన భాషను ఉపయోగిస్తుంటారు. "

(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 5, పుట 219)

ఇరాక్ పరిస్థితులను దృష్ట్యా లాహోర్‌లోని ఆల్ ఇండియా రేడియో స్టేషన్ నుండి ఇరాక్ పరిస్థితులను గూర్చి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఒక ఉపన్యాసం చేశారు. ఆ ఉపన్యాసం 25 మే 1941లో ఆల్ ఇండియా రేడియోస్టేషన్ లాహోర్ నుండి ప్రసారం చేయడమైనది. దీనిని గూర్చిన అభిప్రాయాలు కూడ ఇలా ఉ న్నాయి. ఈ ఉపన్యాసం చేయడానికి గల కారణం రెండవ ప్రపంచ యుద్ధ మధ్య కాలంలో జర్మనీ, ఇటలీలు ఇరాక్‌పై దాడులు చేయడం. ఢిల్లికి చెందిన ప్రముఖ సిక్కు వార్త పత్రిక రియాసత్ 2 జూన్ 1941లో ఈ ఉపన్యాసంను గూర్చి ఇలా తన అభిప్రాయాన్ని వెల్లడించింది.

మరల ఇలా తెలిపారు. " బానిస జాతులు మరియు బానిస దేశాల వ్యక్తిత్వపు బలహీనతలు ఎలా ఉంటాయనగా, వారి ప్రజలు సుగుణాల పరంగా మరియు సత్యమును ధైర్యముగా తెల్పడానికి భయపడుతుంటారు. పైగా అన్నింటికి తల ఊపడం, అబద్దం పలకడం, పొగడ్తలతో ముంచెత్తడం, పిరికితనాన్ని ప్రదర్శించడం వంటివి కొట్టివచ్చినట్లుగా కనిపిస్తాయి. " మరల ఉదాహరణ ఇస్తూ ఇలా తెలిపారు. " ఇరాక్‌కు చెందిన రషీద్ అలీ బ్రిటీష్ ప్రభుత్వం లేదా బ్రిటీష్ ప్రజల దృష్టిలో తప్పుచేసి ఉండవచ్చును. లేదా అతడు బ్రిటీష్ వారితో యుద్ధం చేయడం పొరపాటే అయి ఉండవచ్చును. కాని అతడు తన దేశ రాజకీయ వ్యవస్థ స్వతంత్ర్యము కోసం పోరాడుచున్నాడు అనే వాస్తవాన్ని ఎవరు కాదనలేరు. కావున అతడిని ఏ విధముగాను తమ దేశానికి ద్రోహుడని లేదా తిరుగుబాటు దారుడని నిర్ణయించలేము. కాని మన బానిస దేశపు నాయకులు, రాజకీయ నాయకుల వ్యక్తిత్వాన్ని చూడండి వారు ఇరాక్ దేశపు ప్రధానమంత్రిని గూర్చి ఉపన్యసిస్తున్నారు. రషీద్ అలీని దేశద్రోహిగా పేర్కొంటున్నారు. ఏ నాయకులైతే యుద్ధం చేయండని ప్రోత్సహిస్తున్నారో వారే అందరి కంటే ముందుగా రషీద్ అలీని తిరుగుబాటు దారుడిగా పేరుకొంటున్నారు. ఆ తరువాతనే వారు తమ ప్రసంగాన్ని ప్రారంభిస్తున్నారు. ఇక అట్టి రాజకీయ నాయకుల మరియు అధికారుల వ్యక్తిత్వపు విషయానికి వచ్చినచో " అనగా ఈ ముసల్మానులు మరియు భారతదేశం మొత్తం మీద ఉన్నటు వంటి ఇతర నాయకులు మరియు వారి వ్యక్తిత్వం. " బానిసత్వం వలన ఎంతగా దిగజారి పోయింది అనగా వీరు తప్పుడు పొగడ్తలను మరియు చెప్పిన ప్రతిదానికి తల ఊపడానినే దేశ సేవగా భావిస్తున్నారు. మన దేశ రాజకీయ నాయకులు, అధికారుల ఈ తెలివితక్కువ చెంచాగిరిల ముందు ఖాదియాన్‌లో ఉన్నటు వంటి అహ్మదీయుల నాయకుని సుగుణాలు మరియు ధైర్యమును వారి ఉన్నత వ్యక్తిత్వంను చూసినచో వారి స్వచ్ఛత మరియు శ్రద్ధల ద్వారా ఒక ఆనంధమును ఆస్వాదించవచ్చును. వాటిని వారు గత వారం మన రేడియోలో ఒక ఉపన్యాసం ద్వారా వ్యక్తపరిచారు. " (తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 8, పేజి 239-2411) ఇది జాతి ప్రజలను బానిసత్వపు సంకెళ్ళనుండి విడిపించు నట్టి ఒక ప్రయత్నం.

మౌలాన ముహమ్మద్ అలీ జోహర్ గారు 1878లో జన్మించారు. 1931లో మృతి చెందారు. రాంపూర్‌లో వీరు జన్మించారు. వీరు కలకత్తా నుండి కాంమ్రేడ్ అనే వార పత్రికను నడిపించారు. ఢిల్లిలో హందర్ద్ అనే పేరుతో కూడ పత్రికను ప్రారంభించారు. 1923కు చెందిన ఆలిండియా కాంగ్రెస్ సమావేశానికి నాయకత్వం వహించారు. రౌండ్ టెబుల్ సమావేశంలో పాల్గొనడానికి లండన్ వెళ్ళారు. అక్కడే 4 జనవరి 1931లో మృతి చెందారు.

(మౌలానా ముహమ్మద్ అలీ జోహర్ (జీవితం, సేవలు) రచయిత డాక్టర్ నదీమ్ షఫీఖ్ మలక్. పుట 15,30-33, 41-45,48)

పాకిస్తాన్ ఏర్పాటు, నిర్మాణం మరియు దాని ప్రగతి, అభివృద్ధి వంటి ప్రతి అంశంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి సేవలు విలువగట్టలేనివి. అహ్మదీయులు ఏమి చేశారు? అని నేడు వీరు ప్రశ్నిస్తున్నారు. కాని అన్యమతస్థులే హజ్రత్ సాహెబ్ ఎనలేని అసాధారణమైన సేవలను అందించారని అంగీకరిస్తున్నారు. మౌలాన ముహమ్మద్ అలీ జోహర్ గారు ఈ క్రమంలోనే తమ అభిప్రాయాలను తమ పత్రిక హందర్ద్‌లో 26 సెప్టెంబర్ 1927లో ఇలా ప్రచురించారు. "గౌరవనీయులైన మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ మరియు వారి జమాఅత్ సభ్యుల ప్రస్తావన ఈ పుటలలో ప్రచురించనిచో వారి చాలా పెద్ద అన్యాయం చేసిన వారము అవుతాము. వారు తమ పూర్తి శక్తి సామర్థ్యములను, మేథస్సును సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాలు ఉన్నప్పటికి కూడ వాటిని పట్టించుకోకుండా ముసల్మానులందరి అభ్యున్నతికి కోసం అంకితం చేశారు. ఈ మహాత్ములు ఆ సమయంలో ఒకవేళ ఒకవైపు ముసల్మానుల రాజకీయ పరమైన అంశాలలో కీలక పాత్రను పోషిస్తూనే" అనగా మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ మరియు వారి జమాఅత్ సభ్యులు. " మరోవైపు ముసల్మానుల వ్యవస్థలను ఏర్పాటు చేయడం, వ్యాపారం మరియు ప్రచార కార్యక్రమాలను నిర్వహించడం వంటి వాటిలో చాలా లీనమై సేవలందించారు." ఇది అహ్మదీయుల గుర్తింపు. "ఆ సమయం దూరంగా లేదు. ఇస్లాం యొక్క ఇంతటి పటిష్టమైన వర్గ నడవడిక " (వినండి, చెబుతున్నాడు) ఆ సమయం దూరంగా లేదు. ఇస్లాం యొక్క ఇంతటి పటిష్టమైన వర్గ నడవడిక "ఇస్లాం పాలకులకు సాధారణముగా, బిస్మిల్లాహ్‌కు చెందిన గోపురాల క్రింద కూర్చొని ఇస్లాం సేవకు పిలుపునిచ్చే పండితులకు ప్రత్యేకముగా ఆదర్శప్రాయంగా


| అహ్‌దీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Nazeer Ahmad sb, Palakurthy, warangal, (Telangana)***

| అహ్‌దీస్ బోధనలు | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

దుఆ ఆశించువారు: ***Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)***

నిలుస్తుంది.” (తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 4, పేజి 622)

పెద్ద పెద్ద మెంబర్‌లపై కూర్చొని ప్రగల్బాలు పలుకుతుంటారు, ధార్మిక నాయకులుగా అవతారమెత్తి బయటికి గొప్ప గొప్ప వాగ్దానాలు చేస్తుంటారు. కాని అంతర్గతముగా చూసినచో వారి వాగ్దానాలు కేవలం సత్తువలేనివిగా ఉంటాయి. అనగా పేరుకు మాత్రమే ఈ వాగ్దానాలు చేస్తుంటారు. చాలా నీచమైన వాగ్దానాలు. అలాంటి వారికోసం వీరు మార్గదర్శకులుగా నిలుస్తారు. ఇలాంటి రోజు ఒకటి తప్పకుండా వస్తుంది, చూడండి. ఇది న్యాయబద్ధమైన పండితుల అభిప్రాయము. కాని నేటి కాలపు ఉలమాలు పాకిస్తాన్‌కు చెందిన అహ్మదీయులను ఇస్లాం శత్రువులుగా పేర్కొంటున్నారు. అలాంటి వారు ఈ దర్పణంలో తమ ముఖాలను చూసుకున్నచో బాగుంటుంది. ఇస్లాం పట్ల గల చింతన అహ్మదీయులకు ఉన్నదా? లేక ఈ పేరు మోసిన ఉలమాలకు ఉన్నదా? తెలుస్తుంది.

మరల సయ్యద్ హబీబ్ సాహెబ్ అనే మహాత్ముడు ఉన్నాడు. వీరు 1891లో జన్మించారు. ఉర్దూకు చెందిన ప్రముఖ మరియు ప్రత్యేకమైన పత్రికా వ్యాసకర్త. ఫూల్ మరియు తహ్‌జీబ్ అనే సంచికలకు కూడ సంపాదకులుగా కొనసాగారు. ఆ తరువాత కాలంలో వీరు నఖాష్ పత్రికా, సియాసత్ మరియు ఘాజి అనే దిన పత్రికలను కూడ నడిపించారు. ఎంతో ధైర్యవంతులు, నిర్మొహమాటంగా వార్తలు వ్రాసే వ్యక్తులు. 1951లో వీరు మృతి చెందారు. **(యారానే కహన్ రచయిత అబ్దుల్ మాజిద్ సాలిక్, పేజి 189-200, సయ్యద్ హబీబ్)**

ఆల్ ఇండియా కశ్మీర్ కమిటి 25 జులై 1931లో ఏర్పాటు చేయడమైనది. ఈ కమిటి ఏర్పడిన ప్రారంభకాలంలో ముసల్మానులందరు హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజిను ఏకగ్రీవంగా కమిటి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. కాని ఒకానొక సమయంలో హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఆ కమిటి అధ్యక్ష పదవికి రాజినామ చేసినారు. మొత్తానికి హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఆ కమిటి అధ్యక్ష పదవికి రాజినామ చేసినప్పుడు సయ్యద్ హబీబ్ సాహెబ్ గారు లాహోర్ నుండి ప్రచురించబడే తమ సియాసత్ అనే పత్రికలో 18 మే 1933లో ఇలా వ్రాసారు. “ నా అంచనా ప్రకారం ఎంతో ప్రావీణ్యత ఉన్నటు వంటి డాక్టర్ ఎక్బాల్ అనగా డాక్టర్ అల్లామా ఎక్బాల్ గారు మరియు మలక్ బర్కత్ అలీ గార్లు ఇరువురు కూడ ఈ బాధ్యతను నెరవేర్చలేరని తెలుస్తుంది. ఫలితముగా రాబోయే కాలంలో ఏ కాలంలో నైతే అతి ధారుణంగా ఉన్నటు వంటి కశ్మీర్ పరిస్థితుల కాలంలో ఏ ప్రజలైతే సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్నప్పటికి మిర్జా సాహెబ్‌ను సదర్‌గా ఎన్నుకున్నారో వారు కర్తవ్య సఫలీకృతాన్ని దృష్టియందుంచుకొని ఎంతో గొప్పనాయకున్ని ఎన్నుకున్నారని, ఆ కాలంలో సిద్ధాంత పరమైన విభేదాలు ఉన్నప్పటికి మిర్జా సాహెబ్‌ను ఎన్నుకొని ఉండకపోయినచో ఈ కమిటి పూర్తిగా విఫలమయ్యేది. పైగా ఈ కశ్మీర్ సమాజానికి అతి పెద్ద నష్టం వాటిల్లి ఉండేదని గ్రహిస్తారు.

నా దృష్టిలో మిర్జా గారు కమిటి నుండి వెళ్ళిపోవడం వలన కమిటి చచ్చిన దానితో సమానంగా మారిపోయింది. సంక్షిప్తముగా చెప్పదలచినచో మన ఎన్నికల ఫలితం ఇక ప్రపంచంపై స్పష్టముగా బహిర్గతం కాబోతున్నది. ”

(ఖాలిద్ సయ్యదినా ముస్లేహ్ మౌవూద్ సంఖ్య జూన్ , జులై 2008, పేజి 323-324)

మిర్జా సాహెబ్ ఏమి పని చేశారనేది మరియు డాక్టర్ అల్లామా బారు ఏమి పని చేశారనేది మరియు వారు లేకుండా వారి కమిటి సభ్యులు ఏమి పని చేశారనేది కూడ ఇప్పుడు ప్రపంచానికి తెలుస్తుంది. ఆ తరువాత ఏమి జరిగిందో ప్రపంచం కూడ చూసింది. ప్రతీది కళ్ళ ముందు ఉన్నది. ఈ పనిని వారు రజి ఎందుకు చేశారు?. ఎందుకనగా బానిసల బాధలు వారి గుండెలను పిండి చేశాయి. అందుకే వారు రజి అట్టి కమిటి నిర్వాహణకు కారకులైనారు. వారు రజి అధ్యక్ష పదవిని వదిలివేశారు. ఆ తరువాత కూడ ఆ కమిటికి చెందిన అనేక పనులను పూర్తి చేశారు. ఆ బాధ మనస్సులో ఉన్నందున వెనకాల ఉండి కూడ సాధ్యమైనంత వరకు తమ వంతు సహాయాన్ని అందించారు. ఇందుకు చరిత్రయే సాక్షి.

మరల అబ్దుల్ మాజిద్ దర్యాబాది గారున్నారు. వీరు 1892లో జన్మించారు. భారతదేశానికి చెందిన ఉర్దూ సాహిత్యవేత్త, రచయిత, పరిశోధకులు, ఖుర్‌ఆన్ విశ్లేషకులు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి మరణం పట్ల మౌలాన అబ్దుల్ మాజిద్ సాహెబ్ గారు లక్నో నుండి ప్రచురించబడే తమ పత్రిక సిద్ఖే జదీద్‌లో 18 నవంబర్ 1965లో ఇలా వ్రాసారు. వారు ఇతర వర్గానికి చెందిన వారైనను ఖుర్‌ఆన్ మరియు ఖుర్‌ఆన్ బోధనలను అంతర్జాతీయ స్థాయిలో విస్తరింప జేయడం, అందుకు తగిన విశృత స్థాయి ప్రచారం చేయడం, ఇందుకోసం వారు చేపట్టిన ప్రయత్నాలు, కార్యక్రమాలను ఎంతో ధైర్యవంతముగా తమ జీవితం మొత్తం నిర్వహిస్తూ వచ్చారు. వాటి ప్రతిఫలములను అల్లాహ్ తాలా వారికి అనుగ్రహించు గాకా!. ఇతడు కూడ స్వయముగా ఖుర్‌ఆన్ విశ్లేషకుడు. అయినా కూడ ఇతడు ముస్లేహ్ మౌవూద్ రజిను గూర్చి ప్రస్తావించుతున్నాడు. వారు రజి అందించిన సేవలకు వారి పట్ల అల్లాహ్ తాలా సున్నితముగా వ్యవహరించుగాకా!. మరల ఇలా వ్రాసాడు. విజ్ఞాన పరంగా చూసినచో వారు వెల్లడించిన ఖుర్‌ఆన్ కరీం యొక్క వాస్తవాలు మరియు భావాల విశ్లేషణలు, బోధనలు, అనువాదాలను చూసినచో వాటికి కూడ అత్యున్నతమైన స్థానం మరియు ప్రత్యేకతలు ఉన్నాయి. (అన్సారుల్లాహ్ మాస పత్రిక హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ సంచిక మే, జూన్, జులై 2009, పేజి 879)

ముసల్మానులకు చెందిన ఒక ఖుర్‌ఆన్ విశ్లేషకుడే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి విజ్ఞాన పరంగా వెల్లడించిన ఖుర్‌ఆన్ వాస్తవాలు, భావాలు, విశ్లేషణలు, బోధనలు అనువాదాలు ఒక ప్రత్యేక స్థానమును, విశిష్టతలను కల్గియున్నాయని అంగీకరిస్తున్నాడు. సిద్ధాంత పరమైన విభేదాలు ఎన్ని ఉన్నప్పటికి వారు తమకు తాము సత్యవంతులుగా భావించుకున్నందునే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి గారి ఖుర్‌ఆన్ సేవలను మరియు ఇస్లామీయ సేవలను కొనియాడకుండా ఉండ లేక పోయారు.

అల్లాహ్ తాలాయే అంతర్గత, బహిర్గత విద్యలను అందిస్తానని వాగ్దానం చేసినప్పుడు వారు రజి కంటే గొప్పగా మరెవరు ఆయా విజ్ఞానంను, వివేకములను అట్టి కాలంలో బోధించగలరు. నిజం చెప్పదలచినచో తరువాత వచ్చేవారు కూడ వారి బోధనల నుండి ప్రయోజనాన్ని పొందినప్పుడే వారు కూడసరైన మార్గంలో నడిపించగలరు.


డాక్టర్ అల్లామా ముహమ్మద్ ఇక్బాల్ గారు. జమాఅత్‌కు వ్యతిరేకముగా వీరు చాలా మాట్లాడినట్లు తెలుస్తుంది. అయినా కూడ వారి ఒక సధాభిప్రాయం కూడ రికార్డులో పొందుపర్చడం జరిగింది. 24 మార్చి 1927లో లాహోర్‌లో ఒక బహిరంగ సభ జరిగింది. అట్టిసభకు అల్లామా ఇక్బాల్‌యే అధ్యక్షుడిగా కొనసాగారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి అట్టి సభలో ప్రసంగించారు. ఆ తరువాత అల్లామా ఇక్బాల్ తన అభిప్రాయాన్ని ఇలా తెలిపాడు. “ఇంతటి మహత్తరమైన ఉపన్యాసంను చాలా కాలం తరువాత లాహోర్‌లో వినడం జరిగింది. ప్రత్యేకించి ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క సూక్తులను ఆధారం చేసుకొని మిర్జా సాహెబ్ గారు చేసిన ఉపన్యాసం ఎంతో అద్భుతముగా ఉన్నది. నేను నా ఉపన్యాసమును ఎక్కువ సమయం కొనసాగించలేను. ఎందుకనగా నాకు ఈ ఉపన్యాసం ద్వారా లభించిన అనుభూతి ” అనగా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఉపన్యాసం ద్వారా లభించిన అనుభూతి “ ఎక్కడ పోతుందో అని భయమేస్తుంది.”

(అల్ ఫజల్ 15 ఫిబ్రవరి 1999, పేజి 6)

సయ్యద్ అబ్దుల్ ఖాదిర్, ఎం.ఏ, లాహోర్‌లోని ఇస్లామియా కళాశాలలో చరిత్ర ప్రొఫెసర్ మరియు ప్రిన్సిపాల్‌గా సేవలందిస్తున్నారు. 1919లో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి లాహోర్‌లో ఇస్లాంలో విభేదాల ప్రారంభంపై ఉ

| వర్తమాన ఖలీఫా వాఖ్యములు | **“అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. ” (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*



Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

పన్యాసం ఇచ్చారు. ఇది నిజంగా అసాధారణమైన ఉపన్యాసం. సయ్యద్ అబ్దుల్ ఖాదిర్ గారు ఆ సెషన్‌కు అధ్యక్షత వహించారు. సెషన్ ఛైర్‌పర్సన్‌గా తన ప్రసంగంలో, "ఈ ఉపన్యాసం నిజంగా పండితమని ధృవీకరించడానికి తన తండ్రి వంటి ప్రముఖ పండితుడు హజ్రత్ మీర్జా బషీర్-ఉద్-దిన్ మహమూద్ అహ్మద్ యొక్క ప్రసిద్ధ పేరు సరిపోతుంది. నాకు - కొంతవరకు - ఇస్లామిక్ చరిత్రతో పరిచయం ఉంది. అందువల్ల, ఖిలాఫతే హజ్రత్ ఉస్మాన్ సమయంలో జరిగిన విభేదాల లోతులను చేరుకోగలిగిన మరియు మొదటి తిరుగుబాటు కారణాన్ని విడదీయడంలో విజయం సాధించిన ముస్లిం మరియు ముస్లిమేతర చరిత్రకారులు చాలా తక్కువ మంది ఉన్నారని నేను నమ్మకంగా చెప్పగలను. హజ్రత్ మీర్జా సాహిబ్ అసమ్మతి మరియు కలహాలకు కారణాలను గుర్తించడమే కాకుండా, ఖిలాఫత్‌ను కదిలించడానికి గల కారణమైన సంఘటనల వారసత్వాన్ని కూడా స్పష్టంగా వివరించగలిగారు. నా దృష్టిలో, ఇస్లామిక్ చరిత్రపై ఆసక్తిని కనబరిచే వారు మరింత దృఢమైన మరియు బాగా వాదించే వివరణను చూడలేరు. (అల్ ఫజల్, 15 ఫిబ్రవరి 2002, పేజి 13)

భారతదేశ రాయబారి, ఎడ్విన్ శామ్యూల్ మాంటేగ్, బ్రిటీష్ పార్లమెంట్‌లో స్టేట్ సెక్రటరీగా, దాని తరువాత భారతదేశ వ్యవహారాలన్నింటిని చూసేవారు. భారతదేశం మరియు పాకిస్తాన్‌లే కాకుండా మొత్తం ఉపఖండం - బ్రిటిష్ ప్రభుత్వ పాలనలో ఉన్నప్పుడు, అతను బ్రిటిష్ పార్లమెంటులో స్టేట్ సెక్రటరీగా పనిచేశాడు మరియు భారతదేశ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నాడు. అతను 1917 మరియు 1918లో ఈ స్థాయిలో పనిచేశాడు. ఆ రోజుల్లో, అతను అక్కడి పరిస్థితిని అంచనా వేయడానికి భారతదేశాన్ని సందర్శించాడు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి భారతదేశంలోని సమస్యల కోసం వివరణాత్మక మరియు సమగ్రమైన తీర్మానాన్ని అతనికి పంపారు - అతను భారతదేశ రాయబారి కూడా అయినందున - ఈ ప్రసంగాన్ని లాహోర్‌లో ఆయనకు అందించారు మరియు హజ్రత్ సర్ జఫరుల్లా ఖాన్ సాహిబ్ రజి ద్వారా అందించబడింది. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి కూడా రాయబారిని స్వయంగా కలుసుకుని అతనికి మార్గదర్శకత్వం అందించారు. మాంటేగ్ తన డైరీలో ఈ ప్రసంగాన్ని మరియు అతనిపై దాని ప్రభావంను వ్రాసాడు, అది అతని మరణానంతరం "ఎన్ ఇండియన్ డైరీ"గా ప్రచురించబడింది. నవంబర్ 15, 1917 తేదీన అతను ఇలా వ్రాశాడు: "నాల్గవ బృందం అహ్మదీయా అనే సంఘం నుండి వచ్చింది, వీరు కూడ ముసల్మానులే. ఇది అన్ని మతాల సోదరభావం మరియు అన్ని ప్రవక్తల ప్రామాణికతను విశ్వసించే ప్రధానంగా మహమ్మదీయుల (అంటే ముస్లింలు) యొక్క ఆధునిక విభాగం. వారు తమ హుజూర్ అని పిలువబడే వ్యక్తి ద్వారా రూపొందించబడిన చాలా పెద్దదైన పత్రాన్ని మాకు చదివి వినిపించారు. ఇది మేము ఇప్పటివరకు చూసిన అత్యుత్తమ పత్రం. ఇది కార్యనిర్వాహక మండలిలోని కొంతమంది సభ్యులను ఎన్నుకోవాలనే ఆలోచనకు సంబంధించినదై మరియు చట్టపరమైన నిర్ణయాలకు చెందిన అంశాలను గూర్చి ఇతరులకంటే గొప్పగా పేర్కొనబడింది. చాలా ఆలోచించి, విభేదిస్తూ వివేకవంతంగా రూపొందించారు. అతని నోట్ ముగింపులో, అతని అసలు మాటలుఇలా గలవు. "అతను మంచి మనస్సు కలిగి ఉన్నాడు మరియు అతడు రాజ్యాంగ నిర్వాహణ క్రమాన్ని జాగ్రత్తగా ఆలోచించాడు." (అల్ ఫజల్ ఇంటర్నేషనల్, 18-27 ఫిబ్రవరి 2020, ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి కోసం ప్రత్యేక సంచిక, పేజి 54)

ఇది బాగా చదువుకున్న, ప్రధానమైన రాజకీయ నాయకుని అభిప్రాయం, అతను ప్రాపంచిక లౌకిక విద్య లేని వ్యక్తి గురించి మాట్లాడుతున్నాడు. అన్నింటికంటే, సర్వశక్తిమంతుడైన అల్లా అతనికి లౌకిక జ్ఞానాన్ని సమృద్ధిగా ప్రసాదిస్తాడని భవిష్యవాణిలో పేర్కొన్న తరువాత అలా ఎందుకు జరుగదు?.

చౌదరి ముహమ్మద్ అక్బర్ ఖాన్ భట్టి, న్యాయవాది హైకోర్టు, ఒకసారి ఇలా అన్నారు, "నేను ఒక సంఘటనను చెప్పాలనుకుంటున్నాను. అది సందర్భరహితము కాదని కూడ నేను భావిస్తున్నాను. వారపత్రిక "పారస్" సంపాదకుడు లాలా కరమ్ చంద్ వార్షిక సమావేశానికి హాజరయ్యేందుకు ఖాదియాన్‌కు జర్నలిస్టుల ప్రతినిధి బృందంతో కలిసి వచ్చారు. అతను అక్కడ నుండి తిరిగి వచ్చినప్పుడు, అతను మీర్జా బషీర్-ఉద్దీన్ మహమూద్ గారి నాయకత్వం మరియు లోతైన అంతర్దృష్టిపై ఒకదాని తర్వాత ఒకటి వ్యాసాలు రాశాడు, ఇది ప్రత్యర్థులను తీవ్రంగా ఆందోళనకు గురిచేసింది. అతను స్వయంగా నాతో ఇలా అన్నాడు, 'నేను జఫరుల్లా ఖాన్‌ను ఆకట్టుకునే వ్యక్తిగా భావించాను. (ఆ రోజుల్లో, సర్ జఫరుల్లా ఖాన్ సాహిబ్ రజి వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు.) అయితే, మీర్జా బషీర్-ఉద్-దిన్ మహమూద్ అహ్మద్ వ్యక్తితో పోల్చితే అతను విద్యార్థి. ఆయనకు అన్ని విషయాలపై ఉన్నతమైన దృక్పథం ఉంది. (మరో మాటలో చెప్పాలంటే, హజ్రత్ మీర్జా బషీర్-ఉద్-దిన్ మహమూద్ అహ్మద్ అన్ని విషయాలలో ఉన్నతమైన దృక్పథాన్ని కలిగి ఉన్నారు మరియు జఫరుల్లా ఖాన్ కంటే మెరుగైన వాదనలను అందించారు.) అతను చెప్పలేనన్ని పరిపాలనా సామర్థ్యాలను కలిగి ఉన్నాడు. అలాంటి వ్యక్తి ఏ దేశాన్ని అయినా సులభంగా విజయ శిఖరాలకు చేర్చగలడు. ........భారతదేశం మరియు పాకిస్తాన్ విభజన తర్వాత, మీర్జా బషీర్-ఉద్-దిన్ మహమూద్ అహ్మద్ లాహోర్‌లోని లా కాలేజీలో దేశ పురోగతికి ఉన్న అవకాశాలపై కొన్ని ప్రసంగాలు చేశారు. ఈ ప్రసంగాలలో, అతను పండిత విశ్వవిద్యాలయ అధ్యాపకుడిలా బ్లాక్‌బోర్డ్‌పై రేఖాచిత్రాలు మరియు గ్రాఫ్‌ల వాడకంతో కొన్ని అంశాలను వివరించాడు. నాకు ఒక విషయం గుర్తుంది. విభజన జరగక ముందు భారత తీరంలోని దీవులపై ఎలాంటి శ్రద్ధ చూపకపోవడం విచారకరమని ఆయన అన్నారు. వీటిలో లక్షదీవ్, శరందీవ్, బలదీవ్ మొదలైనవి ఉన్నాయి. ఈ తీర ద్వీపాల జనాభా ప్రధానంగా ముస్లింలతో కూడినది. మరియు ఈ ద్వీపాలు గొప్ప రక్షణ ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. అతని ప్రవచనం విన్న తరువాత, విభజన ప్రక్రియ సమయంలో ఖలీఫాతో పాటు సంప్రదింపులు జరిపి సహకారం తీసుకున్నచో ఎంత బాగుండేదో అని ప్రేక్షకులు విచారం వ్యక్తం చేసినట్లు కనిపించింది. అసంబద్ధమైన పక్షపాతం మరియు స్వార్థ ప్రయోజనాల కారణంగా మీర్జా బషీర్-ఉద్దీన్ మహమూద్ అహ్మద్‌కు దేవుడు ఇచ్చిన సామర్థ్యాల నుండి ప్రయోజనం పొందకుండా దేశం మొత్తం కోల్పోయింది........ ఒక న్యాయమూర్తి తన స్వంత శ్రేష్ఠత మరియు నైపుణ్యం ఉన్నప్పటికీ, అంతరంగికమైన విషయాల పట్ల ఏ మాత్రం అవగాహన లేదని అంగీకరించాడు. మీర్జా మహమూద్ అహ్మద్ యొక్క విశదీకరణలను విన్న తర్వాత అతను నిజమైన ఇస్లామిక్ దృక్పథంతో జ్ఞానాన్ని పొందాడు మరియు వాస్తవాన్ని తెలుసుకున్నాడు. (అల్ ఫజల్ ఇంటర్నేషనల్, 16-22 ఫిబ్రవరి 2018, పేజి 3)

అందువల్ల, ముస్లేహ్ మౌవూద్ రజియే - విభజనకు ముందు మరియు విభజన తరువాత - పాకిస్తాన్ స్థాపనకు అత్యంత ఉన్నతమైన ప్రతిపాదనలను సమర్పించారు. చదువుకున్న వారి మనసుల్లో కూడా వెలుగులు నింపాడు. ఈ వ్యక్తులు తమ స్పృహ కోల్పోయారని మరియు ప్రతిదీ మరచిపోయారని, వారు చిన్న విద్యార్థుల వలె తమకు ఈ విషయాల గురించి పూర్తిగా తెలియదని వ్యాఖ్యానించారు.

డమాస్కస్ వార్తాపత్రిక "అల్-ఇమ్రాన్", 10 ఆగస్టు 1924 ఎడిషన్‌లో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి పర్యటనపై " మహ్దీ డమాస్కస్‌లో" శీర్షికన ఒక కథనాన్ని ప్రచురించింది. ఇది ఇలా రాసింది, "అతను రాజధానికి వచ్చిన వార్త ప్రచురించబడిన వెంటనే, సిరియా నుండి చాలా మంది పండితులు మరియు మేధావులు అతనితో మాట్లాడటానికి మరియు అతని వాదనల సారాంశంపై చర్చించడానికి అతని వద్దకు వచ్చారు. అప్పుడు, ఫలితంగా ఏమి జరిగింది?

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

వారందరూ అతన్ని పూర్తిగా పరిశోధించిన పండితునిగా, అన్ని విశ్వాసాల చరిత్ర మరియు తత్వశాస్త్రంలో బాగా ప్రావీణ్యం కలవారని మరియు దైవిక ధర్మశాస్త్రం యొక్క జ్ఞానం మరియు తత్వశాస్త్రంతో ప్రగాఢ పరిచయం ఉన్న వ్యక్తిగా గుర్తించారు. (దిన పత్రిక అల్ ఫజల్, 17 ఫిబ్రవరి 1972, పేజి 10) ఇది అరబ్ వార్తాపత్రిక ఇచ్చిన సాక్ష్యం.

ఇంకా, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఇజ్రాయెల్ ఏర్పాటుకు సంబంధించిన సమస్యలపై కూడా మాట్లాడారు మరియు అది ఏర్పాటు చేయబడిన సమయంలో మరియు తరువాత కూడా ఈ అంశంపై మాట్లాడారు. ఈ కారణంగానే అతను "అల్-కుఫ్ర్ మిల్లతున్ వహిదా" అనే పత్రాన్ని వ్రాసాడు. దీన్ని అరబిక్‌లోకి అనువదించి, అరబ్ ప్రపంచం మరియు ముస్లింలను అప్రమత్తం చేయడానికి పంపబడింది. అనేక అరబ్ వార్తాపత్రికలు ఈ పేపర్‌ను ప్రచురించి ప్రశంసించాయి.

అందులో, అతను అభద్రత భావాలను మరియు ప్రమాదాలను వ్యక్తం చేశాడు. అతను వ్రాసినట్లుగానే నేడు మనం ఈ యుద్ధంను చూస్తున్నాము. అయ్యో! ముస్లింలు అప్పుడే ఈ విషయాన్ని పట్టించుకుని ఉంటే బాగుండేది, కనీసం ఇప్పుడై పట్టించుకున్నా మంచియే జరుగుతుంది.

దీని వివరాలు 18 జూన్ 1948న బాగ్దాద్‌లోని "అల్-షురా" వార్తాపత్రికలో ప్రచురించబడ్డాయి. డమాస్కస్‌లో "అలీఫ్ బా" పేరుతో మరొక వార్తాపత్రిక కూడా ఉంది, అది కూడా ఈ పేపర్‌ను ప్రశంసించింది.

ఇది అహ్మదీయులు కూడా చదవాల్సిన పేపర్. వారు దాని నుండి చాలా నేర్చుకుంటారు. (తారిఖ్-ఎ-అహ్మదియత్, వాల్యూం. 12, పేజి, 391, 393)

సర్దార్ షౌకత్ హయత్ ఖాన్ సాహిబ్ భారతదేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిలో ప్రముఖ వ్యక్తి. "ది నేషన్ దట్ లాస్ట్ ఇట్స్ సోల్" అనే తన పుస్తకంలో, అతను ఇలా వ్రాశాడు, "ఒక రోజు, ఖాయిద్-ఎ-ఆజం నుండి నాకు సందేశం వచ్చింది. అతని సందేశంలో, 'షౌకత్! మీరు ఖాదియాన్‌కు ఐదు మైళ్ల దూరంలో ఉన్న బటాలాకు వెళ్తున్నారని విన్నాను. అక్కడికి వెళ్లి, తన ఉన్నతమైన ప్రార్థనలతో పాకిస్థాన్‌ను స్థాపించేందుకు మద్దతివ్వమని నా తరపున హజ్రత్ సాహెబ్‌ను అభ్యర్థించండి." అతను ఇలా అంటాడు, "సమావేశం ముగిసిన తర్వాత, నేను దాదాపు అర్ధరాత్రి ఖదియాన్‌కి చేరుకున్నాను. నేను ఖాయిద్-ఎ-ఆజం నుండి ఒక సందేశాన్ని తీసుకొని ఖాదియాన్‌కు చేరుకునే సరికి హజ్రత్ సాహెబ్ నిద్రకు ఉపక్రమించారు. నేను వారికి సందేశాన్ని పంపించాను. అతను వెంటనే క్రిందికి వచ్చి ఖాయిద్-ఎ-ఆజం కోరిన దాని గురించి ఆరా తీశాడు. మీ ప్రార్థనలు మరియు మద్దతు కోరుతున్నట్లు నేను చెప్పాను. (హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్) సమాధానమిస్తూ, 'నేను మొదటి నుండి అతని మిషన్‌కు అనుకూలంగా ప్రార్థిస్తున్నాను, మరియు నా అనుచరులకు (అంటే, అహ్మదీయులు) సంబంధించినంతవరకు, ఒక్క అహ్మదీ కూడా వ్యతిరేకతతో నిలబడదు. ముస్లిం లీగ్. ఎవరైనా ప్రతిపక్షంలో నిలబడినా, సంఘం అలాంటి వ్యక్తిని అహ్మదీ అయినా కూడా ఇష్టపడదు లేదా మద్దతు ఇవ్వదు. ముస్లిం లీగ్ అభ్యర్థికి మా పూర్తి మద్దతు ఉంటుంది." ఈ పరస్పర చర్య ఫలితంగా, ముంతాజ్ దోలాతనాహ్ ఎన్నికల్లో సియాల్‌కోట్ ప్రాంతంలో అహ్మదీ అయిన నవాబ్ ముహమ్మద్ దిన్‌ను తీవ్రంగా ఓడించారు. షౌకత్ హయత్ ఖాన్ సాహిబ్ ఇంకా ఇలా అంటాడు, "తమ నాయకుడికి విధేయతతో, అహ్మదీయులు ముహమ్మద్ దిన్‌పై ముంతాజ్‌కి ఓటు వేశారు మరియు తరువాత 1953లో ఈ ముంతాజ్ దోలాతానాయే అహ్మదీయులను తీవ్రంగా వ్యతిరేకించాడు. అలాంటి వారికి అహ్మదీయులు ఎంత తోడ్పాటు అందించినా, వారు మనకు ద్రోహం చేయడం మానడం లేదు. షౌకత్ హయత్ సాహిబ్ ఇంకా ఇలా వ్రాశాడు, "నేను పఠాన్‌కోట్ చేరుకున్నప్పుడు, ఖాయిద్-ఎ-ఆజం కూడా మౌలానా మౌదుదీని కలవమని నాకు సూచించాడు. చౌదరి నయాజ్ గ్రామం పక్కనే ఉన్న తోటల్లో నివాసం ఉండేవాడు. పాకిస్తాన్ కోసం ప్రార్థించమని మరియు మద్దతు ఇవ్వమని నేను అతనికి ఖాయిద్-ఎ-ఆజామ్ సందేశాన్ని అందించినప్పుడు, 'నా-పాకిస్తాన్‌కు (అంటే, అపరిశుభ్రమైన ప్రదేశం) మద్దతుగా నేను ఎలా ప్రార్థించగలను' అని అతను చెప్పాడు, 'పాకిస్తాన్ చేయలేము భారతదేశంలోని ప్రతి వ్యక్తి ముస్లిం అయ్యే వరకు నిజమైన పాకిస్థాన్‌ను స్థాపించలేమని జమాతే ఇస్లామిహోస్ నాయకుడు ముందే ఊహించాడు. (గుంగస్తా ఖౌమ్, రచయిత సర్దార్ షౌకత్ హయాత్, జంగ్ పబ్లిషర్స్, పేజి 195, ఇషాఅత్ అవ్వల్ డిసంబర్ 1995)

అతని దృక్కోణం ప్రకారం, పాకిస్తాన్ ఆ రోజు స్థాపించబడి ఉండకూడదు. సర్దార్ షౌకత్ హయత్ సాహిబ్ ఇలా వ్రాశాడు, "ఇది జమాత్-ఏ-ఇస్లామీ నాయకుడి దృష్టి మరియు దృక్కోణం, కానీ మరోవైపు, మీర్జా బషీర్-ఉద్దీన్ మహమూద్ అహ్మద్ దృక్కోణం చూడండి." నేడు, చరిత్ర గురించి తెలియని ఈ రాజకీయ నాయకులు మరియు ఈ సోకాల్డ్ పండితులు మాత్రం అహ్మదీయులు దేశానికి శత్రువులు అని ప్రచారం చేస్తున్నారు. అదే అహ్మదీలు పాకిస్తాన్ స్థాపన సమయంలో ప్రతి త్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్నారు మరియు నేటికీ సిద్ధంగా ఉన్నారు. మరియు ఇప్పుడు, ఈ సమసమాజ స్థాపనకు వ్యతిరేకంగా ఉన్న ఈ వ్యక్తులు ఇప్పుడు దాని బాధ్యత వహిస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా ఈ అణచివేతదారుల నుండి త్వరగా దేశాన్ని విడిపించును గాకా!.

మరల ముస్లింల పట్ల అతని హృదయంలో ఉన్న బాధ కారణంగా, అతను సాధించిన మరొక విజయం ఉంది. 1923లో, అతను శుధి ఉద్యమానికి వ్యతిరేకంగా జిహాద్‌ను ప్రకటించాడు, ఈ ఉద్యమం అనగా ప్రజలను హిందూ మతంలోకి మార్చాలని కోరుకునే ప్రక్రియను సూచిస్తుంది. ఈ ఉద్యమాన్ని భారతదేశంలోని శుద్ధ్ ఆనంద్ అనే హిందూ నాయకుడు ప్రారంభించాడు, ఎవరి పూర్వీకులు హిందువులో ఆ ముస్లింలను తిరిగి హిందూ మతంలోకి మార్చడానికి ప్రయత్నాలు కొనసాగించారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గౌరవ మిషనరీల సమూహాలను ఒకదాని తర్వాత ఒకటిగా మల్కానా ప్రాంతానికి పంపించాడు.

దీనిని ప్రస్తావిస్తూ, "మష్రిక్ గౌరక్‌పూర్" అనే వార్తాపత్రిక మార్చి 29, 1923న ఇలా రాసింది, "ఇమామ్ మరియు అహ్మదీయ కమ్యూనిటీ నాయకుడి యొక్క స్థిరమైన ప్రసంగాలు మరియు రచనలు అతని అనుచరులపై లోతైన ముద్ర వేసాయి మరియు ఈ శాఖ ఈ జిహాద్‌లో మిగతా వారికంటే ముందుంజలో ఉండి. మరియు అహ్మదీయ శాఖ ఈ కొత్త ముస్లింల సమూహానికి సహాయం చేయనవసరం లేనప్పటికీ (వారికి వారితో ఎటువంటి సంబంధం లేదు కాబట్టి), ఇస్లాం పేరు వారికి జోడించబడింది. ఆ విధంగా, సిగ్గుతో" అంటే, ఇస్లాం పేరును పరిగణనలోకి తీసుకోవడం వల్ల, అహ్మదీయ కమ్యూనిటీకి చెందిన ఇమామ్ ఉద్వేగభరితమయ్యాడు, "అతని కొన్ని ప్రసంగాలను చూసిన తర్వాత, నిజమైన విస్మయం హృదయంలో దిగుతుంది. దేవుని మార్గంలో తమ ప్రాణాలను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు. మరియు అహ్మదీయ సమాజం వారి స్వంత విశ్వాసాలను బోధిస్తారనే వాస్తవంతో మన పండితులు ఇబ్బంది పడినట్లయితే, వారు ఐక్య సంఘంతో అలాంటి చిత్తశుద్ధిని సృష్టించి ముందుకు రావాలి. సత్తూను తినండి. అంటే, అహ్మదీయ కమ్యూనిటీ తమ విశ్వాసాలను వ్యక్తం చేస్తుందని ఇతర ముస్లింలు భయపడితే, ముస్లింలందరూ ఒకచోట చేరి, ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి, నిజమైన చిత్తశుద్ధితో ముందుకు సాగాలి. అతను కొనసాగిస్తున్నాడు, "వారు సత్తును తినాలి." అహ్మదీయులు చేసినట్లే వారు కూడా చేయాలి."వారు సత్తును తినాలి, శనిగలను నమలాలి మరియు ఇస్లాంను కాపాడాలి." అక్కడికి వెళ్లిన వారికి వండిన ఆహారం దొరకడం లేదు. శనిగలు తిని సత్తులు తాగేవారు. అతను ఇలా అంటాడు, "అహ్మదీయ జమాత్ సభ్యులలో అటువంటి చిత్తశుద్ధి సర్వత్రా కనిపిస్తుంది. సమగ్రత, ప్రమాణాలను నెరవేర్చడం, వారి ఇమామ్‌కు విధేయత చూపడం వలన అలా ఈ జమాత్ ప్రత్యేకతను సంతరించుకుంది అని మేము గ్రహించాము. మీర్జా సాహిబ్ మరియు అతని కమ్యూనిటీ యొక్క గొప్ప ధైర్యం మరియు త్యాగం ద్వారా, వారు ముస్లింలను అటువంటి త్యాగంతో పని చేయమని ప్రోత్సహిస్తారు. మరో మాటలో చెప్పాలంటే, వారు ఒక్కటి అయ్యారు, మరియు వారు ముస్లింలను త్యాగం చేయమని ప్రోత్సహిస్తారు – మరియు మీరు కూడా ఐక్యమై అలాంటి త్యాగాలు చేయండి. "ముస్లింల యొక్క ముఖ్య లక్షణాలైన చిత్తశుద్ధి మరియు విశ్వసనీయత నేడు వారిలో ప్రముఖంగా ఉంది. అహ్మదీయ జమాత్ దాతృత్వం మరియు త్యాగంతో పాటు, వారి సమగ్రత, అలాగే వారి సరైన మరియు క్రమమైన ద్రవ్య త్యాగం, వారి అత్యంత విలువైన ప్రశంసలు. నిధుల కొరత ఉన్నప్పటికీ, ఈ వ్యక్తులు పెద్ద విషయాలను సాధించడానికి ఇదే కారణం. (మసీహ్ మౌవూద్ (అ) ఔర్ జమాత్ అహ్మదీయా ఇన్సాఫ్ పసంద్ అషాబ్ కీ నజర్ మే, మౌల్వీ అబ్దుల్ మన్నాన్ షాహిద్, పేజీలు. 261, 262)

ఈ విషయాన్ని అహ్మదీయేతరులు ఒప్పుకుంటున్నారు. ఇది అతని %ళిహజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి హృదయంలో గలచింతన. దీని కారణంగా అతను జమాత్‌లో ఒక ప్రత్యేక పథకాన్ని ప్రారంభించాడు, జమాత్‌లోని ప్రతి సభ్యుడిని

ఏదో ఒక విధంగా, ఆకృతిలో లేదా రూపంలో పని చేయడానికి సక్రియం చేశాడు. జమాత్ వెలుపలి వారు కూడా అంగీకరిస్తున్నారు.

మీమ్ షీన్ సాహిబ్ ప్రముఖ పాత్రికేయుడు మరియు రాజకీయవేత్త. అతని కలం పేరు "మీమ్ షీన్". అతని అసలు పేరు మియాఁ ముహమ్మద్ షఫీ. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మరణం తరువాత, అతను "లాహోర్ డైరీ"లో ఇలా వ్రాశాడు: "మీర్జా బషీర్-ఉద్దీన్ మహమూద్ అహ్మద్ 1914లో ఖలీఫా అయిన తర్వాత, అతను తన జమాత్‌ను నిర్వహించిన విధానం, సదర్ అంజుమాన్‌ను చురుకుగా, దృఢముగా పనిచేయునట్లు చేసిన విధానంల ద్వారా అతని అపరిమితమైన సంస్థాగత సామర్థ్యాన్ని అర్థం చేసుకున్నాము. అతను ఏ యూనివర్సిటీ డిగ్రీని కలిగి లేనప్పటికీ, తన వ్యక్తిగత అధ్యయనం ద్వారా అతను నిజంగా పండితుడు అని పిలవబడే అర్హతను పొందాడు. అతను ఒకసారి ఒక ఇంటర్వ్యూలో నాతో చెప్పాడు, 'నేను సివిల్ మరియు మిలిటరీ గెజిట్‌ను చదవడం వల్ల ఆంగ్లంలో ప్రావీణ్యం సంపాదించాను.' అతని ప్రకటన ప్రకారం, ఖ్వాజా నజీర్ అహ్మద్ పాలనలో ఈ పత్రిక మూసివేయబడని వరకు, అతను దానిని క్రమం తప్పకుండా చదువుతూ ఉండేవాడు. మీర్జా సాహిబ్ చాలా తెలివైన వక్త మరియు అనుభవజ్ఞుడైన వ్యాసకర్త, మరియు ప్రతి క్షణాన్ని సాకు లేకుండా ఉపయోగించుకునేవారు, దీని కారణంగా జమాత్ పురోగతికి మార్గాలు తెరవబడ్డాయి. కమ్యూనిటీ పరంగా, అతని ప్రధాన విజయాలలో ఒకటి, ఉపఖండం విడిపోయిన తర్వాత, ఖాదియన్‌ను వారి నుండి తీసుకోబడినప్పుడు, అతను రబ్వాలో మరొక ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. (దిన పత్రిక అల్-ఫజల్, 11 డిసెంబర్ 1965, పేజి 5)

ఖిలాఫత్‌కు లాహోరీ ఉద్యమం విధేయత చూపని వారి అధికారిక వార్తాపత్రిక "ది లైట్", హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మరణంపై "ఎ గ్రేట్ నేషన్ బిల్డర్" పేరుతో ఒక భాగాన్ని రాసింది. వారి 16వ నవంబర్ 1965 వార్తాపత్రికలో, వారు ఇలా వ్రాశారు: "అహ్మదీయ ఉద్యమం (రబ్వా) అధినేత మీర్జా బషీరుద్దీన్ మహమూద్ అహ్మద్ మరణం అనేక సుదూర సంస్థలతో నిండిన అత్యంత సంఘటనాత్మక వృత్తికి తెర తీసింది. బహుముఖ ప్రజ్ఞాశాలి మరియు చైతన్యవంతమైన వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి, గత అర్ధ శతాబ్దంలో మతపరమైన పాండిత్యం నుండి మిషనరీ సంస్థ వరకు రాజకీయ నాయకత్వం వరకు, మరణించిన వ్యక్తి చెరుగని ముద్ర వేయని సమకాలీన ఆలోచన మరియు జీవితం యొక్క ఏ రంగమూ లేదు. ప్రపంచవ్యాప్తంగా చెల్లాచెదురుగా ఉన్న ఇస్లామిక్ మిషన్లు మరియు మసీదుల మొత్తం నెట్‌వర్క్, ఆఫ్రికాలో ఇస్లామిక్ బోధన యొక్క లోతైన వ్యాప్తి, దీర్ఘకాలంగా పాతుకుపోయిన క్రిస్టియన్ మిషన్లను మార్పిడి చేయడం, మరణించినవారి ఊహాత్మక ప్రణాళిక, సంస్థాగత సామర్థ్యానికి మరియు అస్పష్టమైన డ్రైవ్‌కు నిలబడి ఉన్న స్మారక చిహ్నం. జీవించి ఉన్నప్పుడే కాదు, చనిపోయిన తర్వాత కూడా దేశంలోని నలుమూలల నుండి 60,000 మంది ప్రజలు తమ నిష్క్రమించిన నాయకుడికి చివరి నివాళులర్పించేందుకు తరలివచ్చినపుడు, అనుచరుల నుండి ఇంత గాఢమైన భక్తిని పొందిన ఒక నాయకుడు ఇటీవలి కాలంలో మరెవరు లేరు. అహ్మదీయ జమాఅత్ చరిత్రలో మీర్జా సాహిబ్ పేరు గొప్ప సమాజ నిర్వాహకుడిగా నిలిచిపోతుంది, అతను భారీ అసమానతలను ఎదుర్కొని కూడ ఒక పటిష్టమైన సమాజాన్ని నిర్మించి చూపించాడు, ఎవరు తీసిపడవేయని విధముగా ఒక శక్తివంతమైన జమాఅత్‌గా మార్చాడు. (తారిఖ్-ఎ-అహ్మదీయత్, సంపుటి 23, పేజి 182)

విశ్వాసంలో తేడా ఉన్నప్పటికీ, గైర్ ముబైయిన్ వార్తాపత్రిక" లాహోరీ జమాఅత్ వారు అతను గొప్ప నాయకుడని ఈ విధమైన భావాన్ని వ్యక్తపరచకుండా ఉండలేకపోయారు. ఏది ఏమైనప్పటికీ, ఇది విశాల దృక్పథం గల వ్యక్తుల అభిప్రాయం.

వారిని గురించి అహ్మదీయేతరుల నుండి లెక్కలేనన్ని వ్యాఖ్యలు ఉన్నాయి. ఇది కాకుండా, వారు జమాత్ మరియు సాధారణంగా ముస్లింలందరికీ విభిన్న అంశాలపై మార్గనిర్దేశం చేశారు మరియు సలహాలు ఇచ్చారు. అందువలన, అనేక వ్యాసాలు మరియు పుస్తకాలు అనేక పెద్ద సంపుటాలలో వారి రచనలలో కనుగొనబడ్డాయి. కొన్ని ప్రచురించబడ్డాయి, మరికొన్ని ప్రచురించబోతున్నాయి. కేవలం ప్రసంగాల పరిమాణం 35 లేదా 36కి చేరుకుంది. శుక్రవారం ప్రసంగాల సంపుటిలు 26, 27, లేదా 28కి చేరుకున్నాయి. ఆ విధంగా, వారు మాకు చాలా మార్గదర్శకాలను అందించారు. అన్నింటికంటే మించి ఏ పాఠశాలలోనో, మదర్సాలోనో, కళాశాలలోనో, యూనివర్సిటీలోనో చదవకపోయినా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి ప్రసాదించిన పవిత్ర ఖురాన్ జ్ఞానం మనకు దాని పోలిక దొరకదు. దీనికి సంబంధించి, లెక్కలేనన్ని మంది తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు, ఇది గత సంవత్సరాల్లో నేను చెప్పాను. మరియు ఇప్పుడు, పాత రికార్డులలో ప్రచురించబడని గమనికలు, ఉపన్యాసాలు మరియు ప్రసంగాలలో మనకు కనిపించే పవిత్ర ఖురాన్ యొక్క వ్యాఖ్యానాలు ఇంకా ప్రచురించబడలేదు. అవి "తఫ్సీర్-ఎ-కబీర్"లో లేవు, అవి "తఫ్సీర్-ఎ-కబీర్" యొక్క 10 సంపుటిల కంటే రెండు రెట్లు ఎక్కువ. అవి కూడా త్వరలో ప్రచురించబడతాయి, ఇన్షా అల్లా. సర్వశక్తిమంతుడైన అల్లా వారికి ఇవన్నీ ప్రసాదించాడు. వారు ఈ ప్రవచనం నెరవేరేలా చేసారు. మరియు ముస్లేహ్-ఎ-మౌవూద్ యొక్క ఈ ప్రవచనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి సత్యనిదర్శనలలో ఒకటి. మరియు మన విశ్వాసాన్ని పెంచే సాధనం.

ఇప్పుడు ఇంగ్లీషులో కూడా చాలా పుస్తకాలు ప్రచురించబడ్డాయి. ఉర్దూ తెలియని వారు ఈ జ్ఞాన నిధి నుండి ప్రయోజనం పొందాలని కోరుకుంటారు మరియు నేను ఇంతకు ముందు కూడా ఈ విషయాన్ని ప్రస్తావించాను. సర్వశక్తిమంతుడైన అల్లా మనందరికీ ఈ జ్ఞాన నిధి నుండి ప్రయోజనం చేకూర్చగలగాలి.

పాకిస్థాన్‌లో అహ్మదీయ ముస్లిం సమాజంపై మళ్లీ వ్యతిరేకత వెల్లువెత్తుతోంది. ఎన్నికలలో ఓటమిని చవిచూసిన లేదా ఆశించిన ఫలితాలు సాధించని రాజకీయ నాయకులు మరియు మతపెద్దలు గణనీయమైన సంఖ్యలో అహ్మదీయులను అసమ్మతిని వ్యాప్తి చేయడానికి మరోసారి లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇది ఎల్లప్పుడూ వారి విధానం: వారు వైఫల్యాన్ని ఎదుర్కొన్నప్పుడు, వారు చౌకగా ప్రజాదరణ పొందేందుకు అహ్మదీలకు వ్యతిరేకంగా ప్రచారాలను ప్రారంభిస్తారు. ప్రస్తుతం వారు నిమగ్నమై ఉన్నది ఇదే. వారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటికైనా వెళ్తారు, ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తోంది. కాబట్టి, అహ్మదీయులు అప్రమత్తంగా ఉండటమే కాకుండా ప్రార్థనలు మరియు దానధర్మాలలో ఉత్సాహంగా నిమగ్నమై ఉండాలి. సర్వశక్తిమంతుడైన అల్లా అహ్మదీయులందరినీ రక్షించుగాకా!.

యెమెన్‌లోని అహ్మదీయుల కోసం కూడా హృదయపూర్వకంగా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లా వారి పరిస్థితులను సులభతరం చేయుగాకా!. వారిలో చాలా మంది తమ విశ్వాసం కొరకు బందిఖానాలో జీవితాన్ని సహిస్తున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లా వారికి సత్వర విడుదలను ప్రసాదించుగాకా!.

పాలస్తీనియన్ల కోసం కూడా ప్రార్థించండి. సర్వశక్తిమంతుడైన అల్లా వారిపై తన దయను ప్రసాదించి, శక్తివంతమైన దేశాలు వారికి చేసిన అన్యాయాల నుండి వారిని విడిపించును గాకా!.

ఘనాలో అహ్మదీయ జమాఅత్ వార్షిక సమావేశం నిన్న ప్రారంభమైంది. రేపు, శనివారం, దాని ముగింపు రోజు. ప్రతి విషయంలోనూ ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ప్రార్థించండి. ఇది వారి శతాబ్ది జల్సా, జమాఅత్ ఘనాలో స్థాపించబడిన 100 సంవత్సరాలను జరుపుకుంటుంది. రేపు, ఇన్షా-అల్లాహ్, నేను ఇక్కడ నుండి ఇస్లామాబాద్, నేరుగా సమావేశాన్ని ఉద్దేశిస్తూ, ప్రసంగిస్తాను మరియు నా ప్రసంగం అక్కడ ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది. సర్వశక్తిమంతుడైన అల్లా ఈ సందర్భాన్ని అన్ని విధాలుగా శుభప్రదం చేయుగాకా!.

---

(1వ పేజి తరువాత తఫ్సీరే కబీర్)

పేరును బలహీన ముగానైన కీర్తించేవారు ఇంకా ఉన్నారని సాక్ష్యమిస్తున్నారు. నేటికి ముసల్మానులలో తమ సామాజిక జీవనపు భావోద్వేగాలు కొట్టు మిట్టాడుతున్నాయని ఈ హజ్ సందేశాన్ని ఇస్తుంది. ఈ కారణం చేతనే ఇస్లాం ధర్మం ఏ విధముగానైతే నమాజ్, ఉపవాసం మరియు జకాత్‌ను విధిగా ప్రకటించిందో అదే విధముగా హజ్ యాత్రను కూడ ఒక ముఖ్యమైన ధార్మిక ఘట్టముగా ప్రకటించింది.

**(తఫ్సీరే కబీర్ సంపుటి 6, పేజ 30)**

**జమాఅత్ అహ్మదియ్య జర్మని 2019 వార్షిక బహిరంగ ముగింపు సమావేశంలో సయ్యదినా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రసంగించినటు వంటి విశ్వాసభరిత ప్రసంగం.**

ముస్లిమేతర ప్రపంచము, ప్రాశ్చాత్య దేశాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలు ముసల్మానుల విషయంలో భయాందోళనలను కల్గిఉన్నాయి. ఆయా దేశాలకు ఇస్లాం బోధనలను గూర్చిన అవగాహన తక్కువగా ఉండడం వలన ఈ భయాందోళనల తీవ్రత అధికముగా ఉన్నది. ఇవియే గాకుండా కొందరు ముసల్మానులు ఇస్లాం పేరుతో విధ్వంసంను సృష్టించడం, ఉగ్రవాదాన్ని కొనసాగించడం, చట్టాలను తమ చేతిలోకి తీసుకోవడం వంటి చర్యలకు పాల్పడడం వలన ఇస్లాం ఉగ్రవాద ధర్మము అనే విషయం వారి మనస్సులో బలంగా నాటుకుంది. నేడు ఇస్లాం బోధనలను ప్రపంచములో వ్యాపింపజేయడం మరియు ఇస్లాం బోధనల పట్ల గల చెడు అభిప్రాయాన్ని దూరం చేయడం వంటి బాధ్యతను అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడైన మసీహ్ మౌవూద్ జమాఅత్‌కు అప్పగించాడు. కావున ఈ బాధ్యతను నెరవేర్చుటకు అహ్మదీయులలో ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో తప్పకుండా ప్రయత్నించాలి. ప్రపంచీకులు ప్రెస్ & మీడియా ప్రసారాలు చేయు కథనాలను ఆలకించి వారు అనగా ప్రెస్ & మీడియా ప్రసారం చేయునదే నూటికి నూరు శాతం నిజమని భావిస్తున్నారు. ప్రపంచములో ఉన్నటు వంటి జనాభాలో అధికులకు ధర్మము పట్ల ఎలాంటి ఆసక్తి లేదు. కావున ఇలాంటి పరిస్థితులలో ఎంతో కఠోరమైన శ్రమతో, నిరంతరము ప్రయత్నిస్తూనే ఇస్లాం యొక్క అందమైన బోధనలను ప్రపంచానికి తెలియజేయడం వాస్తవానికి ఒక గొప్ప చాలెంజ్ వంటిది. ముస్లిముల బోధనల వలనే ముస్లింలు ఇలా వ్యవహరిస్తున్నారని, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆచరణల వలనే ముసల్మానుల నడవడిక ఇలా ఉన్నదని సాధారణ ముస్లిమేతరులు భావిస్తున్నారు.

కావున ముందుగా నేను తెల్పినట్లు ఆ చెడు ప్రభావాన్ని దూరం చేయడం కోసం, ప్రపంచానికి ఇస్లాం యొక్క అందమైన బోధనలు తెలియజేయడం కోసం ప్రతి అహ్మదీయుడు తన కర్తవ్యాన్ని నిర్వర్తించవలసిన అవసరం ఎంతైన గలదు. ఇస్లాం స్వచ్ఛమైన బోధనలు ఎలా ఉన్నాయి?. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆచరణ ఎలా ఉండేది?. అనే విషయాన్ని ప్రపంచానికి తమ వాక్కులు, ఆచరణల ద్వారా తప్పక తెలియజేయాలి. అల్లాహ్ తాలా ఈ ప్రపంచములో మానవులను పుట్టించుటలో గల ఆంతర్యమేమనగా వారు దేవుని ఆరాధనల హక్కులను చెల్లించాలి మరియు అతని దాసుల హక్కులను చెల్లించాలి. దేవుని హక్కులను చెల్లించువారు తప్పకుండా అతని దాసుల హక్కులను చెల్లించస్తారు. దాసుల హక్కులను చెల్లించు విషయంలో అల్లాహ్ తాలా మన ప్రియతమ, అభిమాన ప్రవక్త మరియు ఆదర్శవాది మరియు సంపూర్ణ మానవుడి జీవన విధానాన్ని మన ముందు ఉదాహరణగా నిలిపారు. ఆపై ఈ సంపూర్ణ ఆదర్శమే మీకు మార్గదర్శకమని, దానిని అనుసరించుమని ఈ ముస్లిం సమాజీకులకు చెందిన వారమని వాగ్దానం చేయువారికి తెలియజేశాడు. ఆ ఆదర్శవంతమైన జీవితం యొక్క అన్ని విధానాలను అనుసరించుటకు ప్రయత్నించుము. ఆపై స్వచ్ఛమైన ఇస్లాం ధర్మము ఇదే నని ప్రపంచానికి చాటి చెప్పుము. అంతేగాని కొందరు ఉగ్రవాదులు ఇస్లాం పేరుతో ప్రవేశ పెట్టుచున్న నడవడికను ప్రాశ్చాత్య మీడియా ఎక్కువ చేసి చూపుతున్నది, అవి ఇస్లాం బోధనలు కావు.

హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మన ముందు ఎన్నో అందమైన ఉదాహరణలను వదలి వెళ్ళారు. వాటిలో కొన్నింటిని నేను మీ ముందు ప్రస్తావించెదను. తద్వారా మనం కూడ ఆయా ఉదాహరణల ద్వారా మనలను మనవే పరీక్షించుకోవచ్చును. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు బోధించిన ఉత్తమ సుగుణాల వెలుగులో మనం మన జీవితంను పరీక్షించు కోవచ్చును. హుజూర్ (స) మనకు మార్గ దర్శనం చేసిన ఇస్లామీయ బోధనల వెలుగులో మనం మనలను పరీక్షించుకొని చూసుకోవాలి. హుజూర్ (స) అనుచరించిన విధానాలకు అనుగుణముగా మనం కూడ అనుసరించుటకు ప్రయత్నించాలి. మనం ఆ విధానాలకు అనుగుణముగా మన జీవితాలను మలుచుకున్నప్పుడే స్వచ్ఛమైన ఇస్లాం బోధనలు ఇవి అని, నేటి ప్రాపంచిక జీవనానికి ఈ బోధనలే అవసరమని, ఆ బోధనలే ఈ ఇస్లాం బోధనలని మనం ప్రపంచానికి తెలియజేయగలము. అల్లాహ్ తాలా మానవ జీవిత ఉద్దేశము దైవరాధనగానే పేర్కొన్నాడు. అలా అని మన ప్రియతమ నాయకుడు, ఆదర్శమూర్తి కేవలం మనతో అల్లాహ్ నాతో మీ జీవిత పరమార్థం దైవారాధనయే అని తెల్పినాడు కావున మీరు ఆరాధనలు చేయండి, మీ జీవిత లక్ష్యాన్ని సాధించుకోండి అని విశ్వాసులకు ఆరాధనల పట్ల ఆసక్తిని కల్పించడమే గాకుండా స్వయముగా హుజూర్ (స) తమ ఆరాధనల ప్రామాణికతను స్థిరపరుస్తూ మన ముందు ప్రవేశపెట్టారు. ఆ ఆరాధనలు స్వీకరించబడ్డాయి అనే బిరుధును కూడ అల్లాహ్ తాలా మనకు తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు:

అల్లజీ యరాక హీన లఖూము. వతఖల్లుబక ఫి స్సాజిదీన్
(అష్షురహ్: 219-220)

అనగా నీవు నిలిచి ఉన్నప్పుడు మరియు మోకరిల్లువారితో మోకరిల్లునప్పుడు నీ ఆవేదనను చూడడం జరుగుతుంది.

ఇది హుజూర్ (స) ఆరాధనల, మోకరిల్లు స్థితుల ప్రామాణికము. ఎంతగా ఆవేదనకు లోనయ్యారనగా చివరికి అల్లాహ్ తాలా తన ప్రేమ పూర్వక చూపును దాల్చుతూ హుజూర్ (స) ఆరాధనలు, ఆవేదనలను గూర్చి ప్రస్తావించడం జరిగింది. ఈ ఆవేదన ఎవరి కొరకు? ఎందు కొరకు?. ఈ ఆవేదన ఈ దుఆలు కేవలం తమ సమాజం కొరకు మాత్రమే. ఈ ఆవేదన ఈ దుఆలు మానవ జాతి కొరకు, ఈ ఆవేదన ఈ దుఆలు ప్రజలు తమ జీవిత పరమార్ధాన్ని అర్థం చేసుకోవడం కోసం. మొత్తానికి అల్లాహ్ తాలా నుండి దూరమున్న వారి కొరకు. ఎందుకనగా దూరమనేది అల్లాహ్ తాలా కోపానికి కారణం చేస్తుంది. అందుకోసమే హుజూర్ (స) ఆవేదనను చూసి అల్లాహ్ తాలా హుజూర్ (స)తో లఅల్లక బాఖిఉన్ నఫ్సక అల్లా యకూనూ మోమినీన్ (అష్షురహ్: 4) అని హెచ్చరించెను. అనగా ప్రజలు ఎందుకు విశ్వసించడం లేదు అని నీవు నీ ప్రాణాలను నాశనం చేసుకుందువా?. అవిశ్వాసులు ఎందుకు విశ్వసించడం లేదని, ఎందుకు దేవున్ని విశ్వసించి వారి ఇహపరలోకాలను చక్కదిద్దుకోవడం లేదని నీ మనస్సు కలవర పడుతుంది. కావున మనకు హుజూర్ (స) ఆరాధనల ప్రామాణికము తెలిసినప్పుడు. మానవ జాతిని వినాశనం నుండి కాపాడుటకు హుజూర్ (స) హృదయం ఎంతగా తల్లడిల్లుతుందో ఆ విషయం కూడ మనకు ఇక్కడ తెలియజేస్తుంది. హుజూర్ (స) హృదయఘోషన కూడ మనకు అర్థమవుతుంది. మానవ జాతి శ్రేయస్సు కొరకు ఇంతటి బాధను కల్గియున్న వ్యక్తి ఏనాడైన దౌర్జన్యము చేయగలడా?. నిశ్చయముగా చేయలేడు. హుజూర్ (స) దైవారాధనలలోను, అతని ప్రాణుల సేవలోను, వారి శ్రేయస్సు కోసం పరితపిస్తూ తమ జీవితపు ఒక్కొక్క క్షణాన్ని జీవించారు. హుజూర్ (స) ప్రార్థన ప్రామాణికమును, స్థితిని చూచు భాగ్యము కొందరు అనుచరులకు లభించింది. ఒక అనుచరుడు ఈ విధముగా ఉల్లేఖించారు. నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నమాజ్ సల్పుచుండగా చూశాను. ఆ సమయంలో హుజూర్ (స) పడుతున్న ప్రాధేయత వలన హుజూర్ (స) చాతిలో నుండి విసురు రాయి తిరిగిన శబ్దం వలే శబ్ధం వినిపించసాగెను. (సునన్ అబూ దావూద్, కితాబుస్వలాత్, బాబ్ అల్ బకాఇ ఫి స్వలాత్ హదీస్ 904)

ఈ దుఆలు ఎందుకు?. ఈ దుఆలు అల్లాహ్ తాలా రక్షణలో ఉండటం కోసం. ఈ దుఆలు ముస్లిం సమాజం కోసం చేయడం జరిగింది. ఈ దుఆలు మానవ సమాజాన్ని వినాశనం నుండి కాపాడుటకు చేయబడినవి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసిన దుఆల ఫలితముగానే ఆకాలంలో ఒక విప్లవాత్మక ఘటణ చోటు చేసుకుంది. శతబ్దాలుగా నిర్జీవముగా పడి ఉన్నటువంటి వారు అల్లాహ్ తాలా స్వచ్ఛమైన భక్తులుగా మారిపోయారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆలు ఆమోదం పొందిన ఫలితముగానే నేటి కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియశిష్యుడిగా ఒకరు నేటి కలియుగంలో ఇస్లాంను మరల సజీవం చేయుటకు అవతరించబడ్డారు. కావున నేడు తమ ఆరాధనల ప్రామాణికమును ఉన్నత స్థాయికి చేర్చుకోవలసిన బాధ్యత మన అహ్మదీయులపైనే గలదు. అల్లాహ్ తాలా ఆస్థానంలో ఆ ఆదర్శతను అనుసరించుటకు ప్రయత్నిస్తూ కేవలం తమ స్వప్రయోజనాలను పూర్తి చేసుకోవడం కోసమే గాకుండా అల్లాహ్ తాలా అధికారము ఈ భూమండలంపై కొనసాగునట్లుగా, రసూలుల్లాహ్ సల్లల్లాహు

అలైహి వసల్లం పతాకము ప్రపంచములో ఎగరవేయునట్లుగా మోకరిల్లుము. తమను తాము అల్లాహ్ తాలా యొక్క స్వచ్ఛమైన దాసుడిగా మార్చుకొంటూ, మానవ సమాజాన్ని తమ సృష్టికర్తకు సమీపంనకు తీసుక రావడం కొరకు, ప్రపంచాన్ని వినాశం నుండి కాపాడుటకు ప్రయత్నించవలెను.

ఫర్జ్ నమాజ్‌లను సామూహికముగా సలుపుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతగా కృషి చేసేవారో మనకు ఒక సంఘటన ద్వారా పూర్తి స్థాయిలో అర్థమవుతుంది. ఆ ఘటన ఇలా గలదు: ఉహద్ యుద్ధంలో సాయంత్రం వేళ లోహపు కవచపు అంచులు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం చెంపలో విరిగినప్పుడు హుజూర్ (స) రక్తం చాలా ఎక్కువగా కారిపోయింది. మరోవైపు హుజూర్ (స) గాయాల వలన శక్తిని కోల్పోయారు. ఇవియే గాకుండా 70 మంది అనుచరులు వీరమరణం పొందడం అన్ని గాయాల కన్న ఎక్కువగా బాధించింది. అయినా కూడ తెల్లవారు జామున అజాన్ పిలుపు వినగానే ఫజర్ నమాజ్ కొరకు సాధారణ రోజులలో వెళ్ళినట్లుగానే వెళ్ళారు.

(ఉస్వాయే ఇన్సానే కామిల్ పుట 84)

హుజూర్ (స) గారి ఈ నడవడికయే అనుచరులో కూడ వారి ప్రార్థనల ప్రామాణికమును మేరుగు పడునట్లు దోహదపడింది.

కావున నేడు మనలో ప్రతి ఒక్కరు తమ తమ స్థితులను పరీక్షించుకోవాలి. ఒకవైపు మనం నేటి కాలంలో మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్ ద్వారనే ఇస్లాం యొక్క పునర్వైభవము సాధ్యమని , మా ద్వారానే ఇస్లాం యొక్క స్వచ్ఛమైన బోధనలు మరల వెలుగులోకి వస్తాయని నినాదిస్తున్నాము. ఇలాంటి వేళలో మన ప్రార్థనలు, మన సామూహిక నమాజ్‌ల ప్రామాణికములు అందుకు అనుగుణమైన ప్రామాణికానికి సమీపంలోనైన ఉన్నాయా?అని చూసుకోవాలి. కొద్ది పాటి బాధకే మనం మస్జిద్‌కు రాకుండా సాకులు అన్వేషిస్తుంటాము. ఉదయం వేళ రెండు తుమ్ములు తుమ్మగానే ఈ రోజు ఆరోగ్యం బాగుగా లేదు, ఇంట్లోనే నమాజ్ చదువుకుందాము అని ఆలోచిస్తుంటారు. ప్రయత్నించి నప్పుడే అలసత్వములు దూరమవుతాయి. కావున మనం కూడ మన ప్రార్థనల ప్రామాణికాన్ని పెంచుకొనుటకు ప్రయత్నించాలి. ఈ దుఆల వలనే నేటి కాలంలో ఈ ప్రపంచంలో ఒక విప్లవాన్ని సృష్టించగలము. దుఆలు లేకుండా మనం ప్రచార కార్యక్రమాలను నిర్వహించినను అవి ఎలాంటి ఫలితాలను ఇవ్వవు. కావున ఒకవేళ మనం ప్రపంచానికి స్వచ్ఛమైన ఇస్లాంను పరిచయం చేయాలని భావించినచో అన్నిటి కన్న ముందుగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఆం హ జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవన విధానాన్ని అనుసరిస్తూ ఏ విధముగా వారు తమ ప్రామాణికాన్ని స్థిరపర్చు కున్నారో ఆ ప్రామాణికాన్ని చేరుకొనుటకు మనం ప్రయత్నించాలి. ఆ ప్రామాణికాన్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విధముగా తెల్పినారు: " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఖుర్ఆన్ మజీద్ ముందుగా వారి స్థితిని గూర్చి యఅకులూన కమా తఅకులుల్ అన్ఆమ్ (ముహమ్మద్:13) అని పేర్కొన్నది. అనగా వారు జంతువుల వలే తినేవారు. ఇది వారి అవిశ్వాస కాలపు స్థితి. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్ర ప్రభావం వలన వారిలో వచ్చిన మార్పును గూర్చి మరల పవిత్ర ఖుర్ఆన్ యబీతూన లి రబ్బిహీం సుజ్జదన్ వ ఖియామా (ఫుర్ఖాన్: 65) అనగా వారు తమ దేవుని సన్నిధిలో మోకరిల్లుతూ, నిలబడుతూ రాత్రులను గడుపు చుండేవారు." (మల్ఫూజాత్ సంపుటి 9, పుట 145).

ఈ స్థితినే మనం కూడ మనలో కల్పించుకోవలసిన అవసరం ఎంతైన గలదు. అంతేగాని ఫజర్ నమాజ్‌లో ఎలాంటి అలసత్వంను ప్రదర్శించకూడదు. హజ్రత్ అలీ రజియల్లాహ్ అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి క్షణాలలో ఉన్నప్పుడు కూడ ఒకవైపు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉన్నప్పటికి హుజూర్ (స) ఇచ్చిన చివరి వసియ్యత్ సందేశమేమనగా, నమాజ్ మరియు బానిసల హక్కులను చెల్లించుము. (సునన్ ఇబ్నే మాజా, కితాబుల్ వసాయ, బాబ్ వ హల్ ఔసి రసూలుల్లాహ్, హదీస్ 2698).

అల్లాహ్ తాఆ ఆరాధనల హక్కులను, అతని ప్రాణుల హక్కులను చెల్లించు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రామాణికము ఇది. ఈ చివరి వసియ్యత్‌ను ప్రతి విశ్వాసి ఎల్లప్పుడు తమ దృష్టియందు ఉంచుకోవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించడంలో దాగి ఉన్న మన లక్ష్యము కూడ ఇదే. ఈ లక్ష్యమును మనము ఎల్లప్పుడు మన ముందు ఉంచుకోవలెను. అంతేగాని నిర్లక్ష్యం వహిస్తూ, ప్రాపంచికతలో లీనమై తమ జీవిత లక్ష్యమును ఎన్నడు కూడ మరిచిపో కూడదు.

మరల దేవునిపై ఉండాల్సిన నమ్మకం. ఈ అంశంలో కూడ హుజూర్ (స) ఆదర్శము ఎంతో ఉన్నత స్థాయిలో గలదు. అల్లాహ్ తాలా ఈ విధముగా తెలియజేశాడు. వతవక్కల్ అలల్లాహి వకఫా బిల్లాహి వకీలా (నిసా: 82) అనగా అల్లాహ్‌ను నమ్ముకొనుము. అల్లాహ్‌యే అన్నిం టికి సరిపోవును. కావున హుజూర్ (స) జీవితంలోని అన్ని సందర్భాలలో మనకు ఈ నమ్మకం కనిపిస్తుంది. చివరికి ప్రాణాలు వీడుతున్న సమయంలో కూడ హుజూర్ (స) కు అల్లాహ్ తాలాపై గల నమ్మకంను గూర్చియే చింతన ఉండేది. పొరపాటున కూడ అల్లాహ్ తాలాపై ఉన్నటు వంటి నమ్మకంలో కొద్ది పాటు అనుమానం కూడ ఉండని స్థితిలో అల్లాహ్ సన్నిధికి చేరుకోవాలని తాపత్రయపడేవారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. నా వద్ద హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏడు లేదా ఎనమిది దీనారులను భద్రపర్చడం జరిగింది. చివరి అనారోగ్య క్షణాలలో హుజూర్ (స) ఇలా అన్నారు: అయిషా రజి ! నీ వద్ద ఉన్నటు వంటి బంగారాన్ని ఏం చేశావు? అని అడిగారు. అందుకు నేను ఓ రసూలుల్లాహ్! అది నా వద్దనే ఉన్నది అని సమాధానమిచ్చాను. అప్పుడు హుజూర్ (స) మరల ఇలా అన్నారు: ఆయిషా రజి! దానిని ధానము చేయుము. కాని హజ్రత్ ఆయిషా రజి ఏదో పనిలో లీనమై ఆ విషయాన్ని మర్చిపోయారు. కొద్ది సేపటి తరువాత హుజూర్ (స)కు మరల స్పృహా వచ్చాకా ధానము చేశావా? అని అడిగారు. అందుకు హజ్రత్ ఆయిషా రజి ఇంకా ఇవ్వలేదు అని సమాధానమిచ్చారు. హుజూర్ (స) ఆ బంగారాన్ని ఇప్పుడే తీసుకరమ్ము అని హజ్రత్ ఆయిషా (రజి)ను ఇంటికి పంపించారు. ఆ తరువాత హుజూర్ (స) ఆ దీనారులను తెప్పించి వాటిని తమ చేతులతో లెక్కించి ఇలా అన్నారు: ఒకవేళ అల్లాహ్‌ను కలుసుకున్న సమయంలో, ఈ ప్రపంచము నుండి వెళ్ళు చున్న సమయంలో నా వద్ద ఈ దీనారులు ఉన్నచో ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం)కు అతని దేవుని మీద నమ్మకము ఉన్నదని ఎలా చెప్పగలను. ఆ తరువాత హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దీనారులను ధానము చేశారు.

(అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 2, పుట 183, జికర్ దననీరుల్లతి ఖస్‌ముహా రసూలుల్లాహ్ (స) ఫీ మరజల్లజి మాత ఫీహి దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

కాని అనుచరులకు మాత్రం హుజూర్ (స) ఇలా ఉపదేశించారు: నేను అల్లాహ్ తాలా యొక్క ప్రవక్తను, అతని ప్రియనేస్తాన్ని. నాతో అతడు ఇలా వ్యవహరించును. అల్లాహ్ తాలాపై మీరు కూడ నమ్మకాన్ని కల్గి ఉండండి. కాని మీ పిల్లలను యాచకుల స్థితి నుండి, సమస్యల నుండి కాపాడుటకు ఒకవేళ మీ వద్ద ఆస్తులు ఉన్నచో, నగదు ఉన్నచో వాటిని వారి కొరకు వదలి పెట్టుము. కేవలం 1/3 శాతం మాత్రమునే వసియ్యత్ చేయుటకు అనుమతినిచ్చారు.

(సహి బుఖారి, కితాబుల్ వసాయ, బాబ్ అన్ యత్రుకూ వరసతు అఘ్నియాఅ ఖైరుమిన్ అన్ యక్ఫూఫూ న్నాస, హదీస్ 2742).

అందుకోసమే అల్లాహ్ తాలా కూడ పవిత్ర ఖుర్ఆన్‌లో ఆస్తి పంపకాలను గూర్చి చాలా వివరముగా ఆదేశాలు ఇచ్చాడు. హుజూర్ (స) మరల ఇలా తెల్పినారు: ఆదమ్ కుమారుల హృదయపు ప్రతి కోణంలో ఒక శిఖరాన్ని పోలిన ఆకాంక్ష ఉంటుంది. ప్రతి మానవుని హృదయంలో ఒక ఆకాంక్ష ఉంటుంది. కోరికలతో కూడిన ఒక దిబ్బ ఉంటుంది. ఎవరి హృదయం ఆ ఆకాంక్షలను అనుసరిస్తుందో అల్లాహ్ తాలా అట్టి వారిని పట్టించుకోడు. ఏ ఆకాంక్ష అతని వినశనానికి కారణమవుతుందో ఎవరికి తెలియదు. అందుకే ఎవరైతే అల్లాహ్ తాలాను నమ్ముకుంటారో వారిని అల్లాహ్ తాలా అన్ని రకాల ఆకాంక్షల నుండి కాపాడుతాడు.

( సునన్ ఇబ్నే మాజా, కితాబు జ్జుహద్, బాబ్ తవక్కుల్ వల్ యఖీన్, హదీస్ 4164).

మొత్తానికి ఇస్లాం ధర్మము ప్రాపంచిక కార్యకలాపాలను నిర్వహించు కొనుటకు కూడ అనుమతి నిస్తుంది. కాని రాత్రింభవళ్ళు ఆస్తులను కూడ బెట్టుకొను పనిలో నిమగ్నమవడానికి మాత్రం అనుమతించడం లేదు. ప్రాథమికముగా ఇస్లాం

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 9 Thursday, 27 JUN - 04 JUL 2024 Issue No 26 - 27

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

ధర్మము మనకు అల్లాహ్ తాలాను ఆరాధించమని, అతనిపై నమ్మకాన్ని కల్గి ఉండమని బోధిస్తుంది. ఈ నమ్మకం ఉన్నప్పుడే మానవుడు ప్రాపంచిక సమస్యల నుండి కూడ కాపాడబడుతాడు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమాజానికి అల్లాహ్ పై నమ్మకాన్ని ఏర్పర్చుకోండి అని హితబోధ చేశారు. అల్లాహ్ తాలాను నమ్ముకోవలసిన విధముగా నమ్ముకున్నచో అతడు పక్షులకు సంపద సమకూర్చినట్లుగా అనగా ఉదయం వేళ ఖాళీ కడుపుతో వెళ్ళిన పక్షులు రాత్రి వేళ కడుపు నింపుకొని వచ్చునట్లుగా మీకు కూడ సంపదను సమకూర్చును.
(సునన్ ఇబ్నే మాజా, కితాబుజ్జుహద్, బాబ్ తవక్కుల్ వల్ యఖీన్, హదీస్ 4164).

కావున సంపద అల్లాహ్ తాలా అనుగ్రహము వలనే లభిస్తుంది అనే భావన ఎల్లప్పుడు మన దృష్టిలో ఉండాలి. సంపదను పొందాలనే ఆలోచనలలో మనం మన ప్రార్థనలను వదిలివేయకూడదు. పనులు తప్పకుండా చేయాలి. కాని నమ్మకం మాత్రం దేవునిపైనే ఉండాలి. అందుకోసమే పని కోసం నమాజ్‌లను వదలకూడదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నమ్మకంను గూర్చి ఒక చోట హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాము ఈ విధముగా తెల్పినారు: నిజానికి మనం హజ్రత్ ఖాతముల్ అన్బియా సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవిత ఘట్టాలను పరిశీలించినచో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒకే విధానాన్ని కల్గి ఉండేవారని, స్వచ్ఛమైన మనస్తత్వం గలవారని, దైవం కొరకు ప్రాణాలు అర్పించువారని, ప్రాణుల సహాయ సహకారలపై ఆశలు పెంచుకోక పోవడం, కేవలం దేవునిపైనే నమ్మకాన్ని కల్గి ఉండేవారనే విషయం ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. అంతేగాకుండా దేవుని ప్రీతి, అభీష్టంలో లీనమై దైవ ఏకత్వమును ప్రచారం చేయడం వలన తనపై ఎలాంటి కష్టాలు వస్తాయి?, అవిశ్వాసుల చేతులలో ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది?, ఏ విధమైన దు:ఖాలను భరించవలసి ఉంటుంది? అనే విషయాలను కూడ ఏ మాత్రం పట్టించుకోలేదు. పైగా అన్ని రకాల కఠినత్వాలను, బాధలను, కష్టాలను ఓర్పుతో భరిస్తూ తన దైవం యొక్క ఆదేశాన్ని నేరవేర్చినారు. ప్రచారం చేయడానికి, ప్రసంగాలు చేయడానికి, హితబోధ చేయడానికి నిబంధనలన్నింటిని పాటించారు. భయపెట్టువారిని చూసి ఏమాత్రం భయపడలేదు. ప్రవక్తలందరిలో ఏ ఒక్కరికి కూడ ఇలాంటి భయంకరమైన పరిస్థితులు ఎదురుకాకున్నను, కేవలం దేవునిపై నమ్మకాన్ని పెంచుకొని భాహ్యముగా ఎంతో ధైర్యముతో అన్యారాధన మరియు ప్రాణుల ఆరాధనల నుండి అడ్డుకొనుచూ, తీవ్ర వ్యతిరేకత ఎదురైనను శిఖరమువలే నిలకడను ప్రదర్శించిన వారిగా మరే ప్రవక్తను చూపలేరని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను."

(బరాహీనే అహ్మదియ్యా భాగం 2, రుహాని ఖజాయిన్ సంపుటి 1, పుట111-112).

మరల ఉన్నత లక్షణాలలో కృతజ్ఞతభావం కూడ ఒకటి. ఈ ఉత్తమ లక్షణపు శిరఖర స్థాయి ఆదర్శమును కూడ మన ప్రియతమ ప్రవక్తయే చూపించారు. ఏ విధముగానైన అన్ని వేళల అల్లాహ్ తాలా యొక్క కృతజ్ఞుడిగా జీవించాలని, అందరి కంటే ఎక్కువ అల్లాహ్ తాలా యొక్క కృతజ్ఞ దాసుడిగా మారాలని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం అవకాశాల కోసం ఎదురు చూసేవారు. ఈ క్రమంలోనే ఒక హదీస్‌లో ఈ విధముగా గలదు. ఈ లక్ష్యము కొరకు హుజూర్ (స) "ఓ నా అల్లాహ్! నీవు నన్ను అధికముగా నీకు కృతజ్ఞతలు తెల్పువాడిగా, అధికముగా నిన్ను స్మరించుకొను వాడిగా మార్చుము" అని దుఆలు చేసేవారు.

(సునన్ అబూ దావూద్, కితాబుల్ వితర్, బాబ్ మా యఖూలూ అర్రిజాలు ఇజా అస్లం, హదీస్ 1510)

మరొక కథనములో ఈ పధాలు అధికముగా జోడించడబడ్డాయి.
ఓ అల్లాహ్! నేను అందరి కంటే ఎక్కువగా నీకు కృతజ్ఞతలు తెల్పువాడిగా, నీ హితబోధనలను అనుసరించువాడిగా, నీ వసియ్యత్‌ను గుర్తుంచుకునే వాడిగా తీర్చిదిద్దుము. (ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 3, పుట 216, హదీస్ 8087, ముస్నద్ అబూ హురైరహ్, ప్రచురణ ఆలముల్ కుతుబ్ బెహ్‌రూత్ 1998)

ఎంత గొప్ప వినమ్రతో చూడండి!. ప్రపంచములోనే అందరి కన్న ఎక్కువ కృతజ్ఞతలు తెల్పు వారే ఇంకా ఎక్కువ కృతజ్ఞతలు తెల్పు అవకాశంను కల్పించమని దుఆలు చేస్తున్నారు.

ఒక సందర్భములో హుజూర్ సల్లల్లాహు అలై హి వసల్లం ఒక రొట్టెను ఖర్జూర పండుతో కలిపి తినుచూ, ఈ ఖర్జూర పండే ఈ రొట్టెకు కూర వంటిది అని తెల్పుతూ అందుకు కూడ కృతజ్ఞతలు తెల్పినారు. (సునన్ అబూ దావూద్, కితాబుల్ అత్‌అమతు, బాబ్ ఫి తమ్రతు, హదీస్ 3830)

ఎక్కువగా హుజూర్ (స) పచ్చడితోగాని, నీటిలో నానపెట్టిగాని రొట్టెను తినేవారు. అయినా కూడ అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెలుపేవారు. (సహీహుల్ అసర్వ జమీలుల్ అబర్ మిన్ సీరత్ ఖైరుల్ బషర్ సల్లల్లాహు అలైహి వసల్లం సంపుటి 1, పుట 254, మక్తబతు రవాఅల్ మమ్‌లుకతు, జిద్దా 2010)

ఈ రోజులలో మనలో అనేక మందికి రుచికరమైన భోజనాలు అందుబాటులో ఉన్నాయి. అయినా కూడ వేలాది వేషాలు వేస్తారు. వీటి వలనే అనగా భార్య రుచికరమైన వంటలు చేయలేదని కొన్ని సార్లు ఇళ్ళలో విభేదాలు, కలహాలు వస్తుంటాయి.

కాని మక్కా విజయము రోజున హుజూర్ (స) ఎంతో విధేయతను ప్రదర్శిస్తూ ఒక అసాధారణమైన కృతజ్ఞతను ఉదాహరణగా నెలకొల్పడం జరిగింది. కథనములో ఇలా గలదు. హుజూర్ (స) జీత్వా ప్రాంతానికి చేరుకొన్నప్పుడు వారు (స) యమామకు చెందిన ఎర్రని తలపాగను చుట్టుకొని, తమ గుర్రముపై కూర్చొని ఉన్నారు. పైగా అల్లాహ్ తాలా తమకు విజయాన్ని చేకూర్చినాడని, ఎంతో గౌరవాన్ని కల్పించినాడని ఎంతో విధేయతతో, కృతజ్ఞతతో తమ తల వెంట్రుకలు గుర్రపు కజావకు తగులునట్లుగా తమ తల వంచుకొని ఆ ప్రాంతములోకి ప్రవేశించారు.

(సీరత్ ఇబ్నే హష్షామ్, పుట 546, జికర్ అల్ అస్‌బాబ్ అల్ మోజబతూ అల్ మసీర్ ఇలా మక్కతు వ జికర్ ఫతహ్ మక్కతు.... ప్రచురణ దార్ ఇబ్నే హజమ్ బెహ్‌రూత్ 2009)

మరల హుజూర్ (స) గారి ఉపకార దృక్పథం మరియు కృతజ్ఞత భావపు మరొక ఉత్తమమైన ఉదాహరణ మనకు ఈ విధముగా లభిస్తుంది. మక్కాలో ముసల్మానులపై అవిశ్వాసులు చాలా దౌర్జ్యాలు చేసినప్పుడు ముసల్మానులు ఎబిసీనియా వైపు ప్రస్తానం చేశారు. ఎబిసీనియా రాజు వారికి ఆశ్రయంను కల్పించాడు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నజాషి చక్రవర్తి ఉపకారమును ఎల్లప్పుడు గుర్తుచేసుకునేవారు. ఈ క్రమంలోనే ఒకసారి నజాషి బృందం ఎబిసీనియా నుండి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి వచ్చినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని స్వాగతించడం కొరకు స్వయముగా లేచి నిలబడ్డారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్! వారిని స్వాగతించుటకు మేము చాలును కదా!. వారిని మేము స్వాగతిస్తాము, వారికి మేము ఆతిథ్యమును అందిస్తాము, ఈ విషయంలో మీరు ఇబ్బంది పడకండి అని విన్నవించుకోగా, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు " వీరు మన మిత్రుల పట్ల చాలా ఉత్తమముగా వ్యవహరించారు. ఎంతో గౌరవముగా తమ ప్రాంతములో ఆశ్రయాన్ని కల్పించారు. అందుకే వారు చేసిన ఉపకారానికి పరోపకారముగా నేనే స్వయముగా సేవ చేయాలని భావిస్తున్నాను" అని సమాధానమిచ్చారు.

(సీరతుల్ హల్బియా సంపుటి 3, పుట 72, బాబ్ జికర్ మఘాజియా ఘజ్వయే ఖైబర్, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2002)

(తదుపరి సంచికలో)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz